


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 193 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 19 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :193 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 19 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## పోలవరం నిర్వాసితుల త్యాగం మరువలేనిది..
## వారిని గుండెల్లో పెట్టుకుంటాం



- పోలవరం నిర్వాసితులకు మూడో విడతగా రూ.226 కోట్ల పరిహారం విడుదల
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రాజెక్టు 6-7 ఏళ్లు ఆలస్యమైందన్న సీఎం చంద్రబాబు
- వారంలో కొత్త డయాఫ్రాం వాల్ నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడి
- 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు రూ.1943 కోట్లు అందించిన ప్రభుత్వం
- ప్రభుత్వ సాయంతో తమ జీవితాలు బాగుపడ్డాయని నిర్వాసితుల హర్షం

పెన్ పవర్ డెస్క్:పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిదని, భూములు, ఇళ్లు త్యాగం చేసిన వారిని తమ ప్రభుత్వం గుండెల్లో పెట్టుకుని చూసుకుం టుందని సీఎం చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. వారి త్యాగఫలితంగానే రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు సాకారం అవుతోందని అన్నారు. ఈరోజు తన క్యాంపు కార్యాలయంలో

- మిగతా2లో

# నోటు ఇస్తేనే సేవలు..




## తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో అవినీతి దూకుడు




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మార్చి 18:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మున్సిపాలి టీలో అవినీతి వ్యవస్థపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పైస్థాయి నుంచి కిందస్థాయి వరకు "నోటు పట్టు – పని పట్టు" అనే విధానం అమలవుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణ ప్రజలకు అందా ల్సిన సేవలు కూడా లంచాలకే పరిమితమవు తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.లంచం ఇస్తే చకాచకా పని... ఇవ్వకపోతే ఫైల్ మూలనమున్సిపాలిటీలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే– లంచం ఇచ్చిన వారి ఫైళ్లు వేగంగా కదులుతున్నాయి. వారం రోజుల్లోనే సర్టిఫికెట్లు జారీ అవుతున్నాయి. అగ్ర తాంబూలం ఇచ్చి "పువ్వుల్లో పెట్టినట్టు" గౌరవంగా సర్టిఫికెట్లు అందజేస్తున్నారని బాధితులు చెబుతున్నారు.అదే లంచం ఇవ్వని వారి ఫైళ్లు కార్యాలయ మూలన పడేసి, నెలలు గడిచినా కదలడం లేదని ఆరోపిస్తున్నారు.

**ఏసీబీ ట్రాప్ భయం... అయినా మారని వ్యవహారం**

ఇటీవల ఏసీబీ నిర్వహిస్తున్న ట్రాప్ కేసులు రాష్ట్రవ్యాప్తంగా అధికారుల్లో కొంత భయం కలిగించినప్పటికీ, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో మాత్రం పరిస్థితి పెద్దగా మారలేదని స్థానికులు చెబుతున్నారు.

లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారులు ఇతర ప్రాంతాల్లో ఉన్నప్పటికీ, ఇక్కడ మాత్రం అదే పాత విధానం కొనసాగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. "ఎప్పుడు ఏసీబీ ట్రాప్ పడుతుందో" అన్న భయం ఉన్నప్పటికీ, కొందరు అధికారులు దాన్ని లెక్కచేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

**జవాబుదారీతనం అవసరం**

ప్రస్తుతం అధికారులపై సరైన పర్యవేక్షణ లేకపోవడం కొందరు కీ రోల్ లో ఉన్న అధికారుల వల్ల అవినీతి పెరుగుతోందని ప్రజలు అంటున్నారు.

లంచం తీసుకున్నా, ఫైళ్లు క్లియర్ చేయడం లో ఆలస్యం చేసినా చర్యలు లేకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చుతోంది.

1. సడెన్ ఏసీబీ ట్రాప్‌లు పెంచాలి (ఏసీబీ) తరచూ డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించి లంచగొండితనంపై కఠిన చర్యలు తీసుకోవాలి.
2. ఆన్‌లైన్ సేవలు తప్పనిసరి చేయాలి సర్టిఫికెట్లు పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా జారీ చేసే విధానం అమలు చేయాలి.
3. టైమ్ బౌండ్ సర్వీసులు ప్రతి సేవకు గడువు నిర్ణయించి, ఆలస్యం అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.
4. ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం ప్రజలు సులభంగా ఫిర్యాదు చేసే విధంగా టోల్ ఫ్రీ, ఆన్‌లైన్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలి.
5. కఠిన చర్యలు లంచం నిర్ధారణ అయితే వెంటనే సస్పెన్షన్, డిపార్ట్మెంటల్ విచారణ చేపట్టాలి.

**ప్రజల విజ్ఞప్తి :**

ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ )తక్షణమే తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో ప్రత్యేక దృష్టి సారించి ట్రాప్‌లు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

ముగింపు:

"లంచం ఇస్తేనే పని" అనే పరిస్థితి కొనసాగితే ప్రజాస్వామ్యంపై నమ్మకం దెబ్బతింటుందని, ఆ దిశ గా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో అవినీతి నిర్మూలన కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### కోర్లేషన్ సర్టిఫికెట్‌కు ఫిక్స్ రేట్లు

**అత్యవసరంగా 24 గంటల్లో కావాలంటే రూ.15,000 - రూ.20,000**

**సాధారణంగా 10- 15 రోజుల్లో కావాలంటే రూ.5,000 - రూ.7,000**

**లంచం లేకుండా ఫైల్ ముందుకు కదలని పరిస్థితి నెలకొంది.**

**మండల రెవెన్యూ కార్యాలయాల్లో కూడా అదే పరిస్థితి**

**మున్సిపాలిటీతో పాటు మండల రెవెన్యూ కార్యాలయాల్లో కూడా లంచం లేకుండా పనులు జరగడం కష్టమైందని బాధితులు వాపోతున్నారు. ప్రతి చిన్న పనికీ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అంటున్నారు.**



## 71 ఎకరాల వక్ఫ్ భూమిపై నారా లోకేశ్ కన్ను పడింది

- పరిశ్రమల పేరుతో వక్ఫ్ భూములు లాక్కునేందుకు జీవో ఇచ్చారన్న అంజాద్ బాషా
- 50 ఏళ్లు దాడిన ముస్లింలకు పెన్షన్ ఇస్తానన్న చంద్రబాబు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్న
- ముస్లింల విషయంలో చంద్రబాబుది ద్వంద్వ వైఖరి అని విమర్శ

పెన్ పవర్ డెస్క్:ముస్లింల పట్ల చంద్రబాబుకు ఉన్నది కపట ప్రేమ అని వైసీపీ నేత, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా విమర్శించారు. జగన్ హయాంలో మైనారిటీల సంక్షేమం కోసం రూ. 24,304 కోట్లు ఖర్చు చేశారని కొనియాడారు. ఇమామ్‌లకు రూ. 10 వేలు, మౌజన్‌లకు రూ. 5 వేలు గౌరవ

- మిగతా2లో



## ఢిల్లీలో ఎదురుపడిన సీఎం రేవంత్ రెడ్డి, వైసీపీ నాయకురాలు రోజా

- ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి
- నితిన్ గడ్కరీని కలవడానికి పార్లమెంటుకు వచ్చిన రోజా
- పార్లమెంట్ భవనంలో ఎదురుపడిన రేవంత్ రెడ్డి, రోజా
- షేక్ హ్యాండ్ ఇచ్చి పరస్పరం పలకరింపు

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా ఢిల్లీలో ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారు షేక్ హ్యాండ్ ఇచ్చుకుని, ఆప్యాయంగా పలకరించుకున్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో

- మిగతా2లో

## లాకప్‌లో నన్ను శారీరకంగా, మానసికంగా హింసకు గురి చేశారు

- తనను 18 రోజులు సెంట్రల్ జైల్లో ఉండేలా చేశారన్న అంబటి
- తన ఇంటిపై దాడి జరుగుతుంటే పోలీసులు అడ్డుకోలేదని మండిపాటు
- రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శ



పెన్ పవర్ డెస్క్:సత్తెనపల్లి, నల్లపాడు, పట్టాభిపురం పోలీస్ స్టేషన్లలో తనపై నమోదైన అక్రమ కేసుల విషయంలో పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి ఆవేదన వ్యక్తం చేశారు. ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇచ్చే అవకాశం

- మిగతా2లో



## విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలపై అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన

- పార్లమెంటులో లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన అశ్వినీ వైష్ణవ్
- జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నిమాయకాలు పూర్తయినట్లు వెల్లడి
- జోన్ ప్రధాన కార్యాలయం భవనం పునాది పనులు పూర్తయ్యాయన్న కేంద్రమంత్రి

పెన్ పవర్ డెస్క్:రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. త్వరలో విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. విశాఖ రైల్వే జోన్‌పై ఎంపీలు అడిగిన ప్రశ్నకు, ఆయన పార్లమెంటులో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

- మిగతా2లో

## సౌదీ, ఖతార్, యూఏఈలోని చమురు, గ్యాస్ కేంద్రాలపై కొన్నిగంటల్లో దాడులు చేస్తాం

- ఇరాన్‌లోని అతిపెద్ద గ్యాస్ ఫీల్డ్ అయిన సౌత్ ఫార్స్ మౌలిక సదుపాయాలపై దాడి
- దీనికి ఇజ్రాయెల్, అమెరికా కారణమని ఇరాన్ ఆరోపణ
- ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామన్న ఇరాన్
- పొరుగున ఉన్న గల్ఫ్ దేశాలకు ఇరాన్ హెచ్చరికలు జారీ

పెన్ పవర్ డెస్క్:సౌదీ అరేబియా, ఖతార్, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ లోని చమురు, గ్యాస్ మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరించింది. తమ ఇంధన మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులకు ప్రతికారం తీర్చుకుం టామని తెలిపింది. గల్ఫ్ దేశాల్లోని తమ కేంద్రాల నుంచి అమెరికా తమపై దాడులు చేస్తుండటంతో, పొరుగున ఉన్న గల్ఫ్ దేశాలకు ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు ఆ దేశానికి చెందిన టెహ్రాన్ టైమ్స్ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది.

- మిగతా2లో






### 80,886 మెట్రిక్ టన్నుల ముడి చమురుతో

## భారత్ చేరుకున్న 'జగ్ లాడ్కీ'

- గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు సురక్షితంగా చేరుకున్న 'జగ్ లాడ్కీ'
- పుజైరాలోని పోర్టులో లోడ్ అయిన 'జగ్ లాడ్కీ'
- పుజైరాలో టెర్మినల్‌పై ఇరాన్ దాడి సమయంలో చమురు నింపుకుంటున్న 'జగ్ లాడ్కీ'

పెన్ పవర్ డెస్క్:భారత జెండా కలిగిన 'జగ్ లాడ్కీ' అనే ముడి చమురు నౌక బుధవారం గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు సురక్షితంగా చేరుకుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుండి వచ్చిన ఈ నౌకలో 80,886 మెట్రిక్ టన్నుల ముడి చమురు ఉంది. ఈ నౌకను పుజైరా పోర్టులో లోడ్ చేశారు. 'జగ్ లాడ్కీ' మొత్తం

- మిగతా2లో



## బాబాయ్‌ని చంపిన అబ్బాయిలకు జైలు ఖాయం

- వివేకా హత్య కేసులో దోషులను కాపాడేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపణ
- తాడేపల్లి ప్యాలెస్ స్క్రిప్ట్‌తోనే అవినాశ్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టారని విమర్శ
- కడప సీటు కోసమే హత్య జరిగిందన్న షర్మిల వాంగ్మూలంపై జగన్ మౌనాన్ని ప్రశ్నించిన అనురాధ
- దోషులను కాపాడేందుకు వివేకా వ్యక్తిత్వాన్ని కించపరచడం దారుణమని వ్యాఖ్య
- బాబాయ్‌ని చంపిన వారికి జైలు శిక్ష తప్పదని హెచ్చరిక

- మిగతా2లో

## ఎడిటర్ వ్యూ

## పంచాంగం ప్రాధాన్యత

"కాల సృజతి భూతాని, కాలస్సంహరతే ప్రజా: కాలము చరాచర సృష్టికి, సృష్టి అంతానికి మూలాధారం. అందుకే కాలాన్ని దైవంగా భావిస్తారు. అలాంటి కాలాన్ని గురించి తెలుసుకు నేందుకు ఉపయోగపడే సాధనమే పంచాంగము. పంచాంగము అనగా పంచ+అంగము. కాలము యొక్క ప్రధాన అంగాలైన, విభాగాలైన తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణము అనే అయిదు అంగముల గురించి తెలుపుతుంది, కనుకనే పంచాంగము అని నమాంకితయైంది. మనం ప్రస్తుతం వాడుతున్న క్యాలెండర్ తేదీలు, మాసాలు, సంవత్సరాలను సూచిస్తుంది. ఋగ్వేదంలో నక్షత్ర ప్రస్తావన ఉంది. పంచాంగం గ్రహ గణితానికి మూలమైన, సూర్య సిద్ధాంతం 10వ శతాబ్దంకు ముందు పేర్కొన బడింది. విక్రమ శకాన్ని ఉత్తర, పశ్చిమ భారతావనిలో, నేపాల్ లో అనుసరిస్తారు. అలాగే శాలి వాహన శకమును దక్షిణ భారత దేశంలో, మహారాష్ట్ర, గోవా, ప్రాంతాలలో ఆచరిస్తారు. పూర్ణిమతో మొదలయ్యే నెలను పూర్ణిమాంత మాసమని, అమావాస్యతో పూర్తయ్యే మాసాన్ని అమాంత మాసమని అంటారు. మన దేశంలో అధిక ప్రదేశాలలో పూర్ణిమాంత మాసం వాడుకలో ఉంది. మనం అనుసరిస్తున్న కాలం ఆరు భాగాలుగా విభజితమైంది. సంవత్సరం, ఆయనము, ఋతువు, మాసం, పక్షం, దినం.ఇక వివిధ సంవత్సరాలను పరిశీలిస్తే....(1). చంద్రుని గమనం ఆధారంగా చైత్ర శుక్ల పాడ్యమి మొదలుకొని ఫాల్గుణ కృష్ణ అమావాస్య వరకు గల కాలాన్ని చాంద్రమాన సంవత్సరం అంటారు. (2). సూర్యుడు మేష రాశిలో ప్రవేశించి మీన రాశి వరకు సంచరించే కాల ప్రమాణాన్ని సౌరమాన సంవత్సరం అంటారు. (3). 30 రోజులకు ఒక నెల చొప్పున 360 రోజులతో పన్నెండు మాసాలు కలిగి ఉండేది సావన మాస సంవత్సరం. (4). అశ్విని నుండి రేవతి వరకు కలిగిన, నక్షత్రాల మీదుగా చంద్రుడు సంచారం చేసే కాలాన్ని ఒక నెలగా, ఇలా పన్నెండు నెలలు అంటే 324 రోజులు కలిగిన కాలం నాక్షత్ర మాన సంవత్సరం.(5). గురువు ఒక రాశిలో ప్రవేశించి ఆ రాశిలో ఉండే కాలానుగుణ్యాన్ని బార్హస్పత్యమాన సంవత్సరం అంటారు. ఇక ఆయనాల విషయానికి వస్తే, ప్రతి సంవత్సరం ఉత్తర, దక్షిణాయనాలు రెండు ఉంటాయి. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించిన దినం నుండి కర్కాటకం లో ప్రవేశించే వరకు ఉత్తరాయణం, తిరిగి మకరంలో ప్రవేశించే వరకు దక్షిణాయనం. ప్రతి రెండు మాసాలకు కలిపి ఒక ఋతువు. సంవత్సరానికి ఆరు ఋతువులు. చాంద్ర మానం ప్రకారం శుద్ధ పాడ్యమి నుండి అమావాస్య వరకు ఒక మాసం. అవి సంవత్సరానికి పన్నెండు ఉంటాయి. మాసానికి శుక్ల, కృష్ణ రెండుపక్షాలు. దినం అనగా సూర్యోదయం నుండి మొదలై తిరిగి సూర్యోదయంతో ముగిసేది. గ్రహాల పేర్లు ఆధారంగా దినాలకు పేర్ల నిర్ణయాలు జరిగాయి. గణనకు సంబంధించి, అవసరమైన సిద్ధాంత భాగం, ఖగోళ విజ్ఞానం పై ఆధారపడి ఉంటుంది. ఇదే పంచాంగ గణనకు మూలాధారం. గణనకు సంబంధించిన అంశాలను వివరించేవి సిద్ధాంత గ్రంథాలు. సూర్య: పితామహో వ్యాస: వసిష్టోత్రి పరాశర: కాశ్యపో నారదో గర్గ: మరీచిర్మనురంగిరా: లోమశ: పౌలిశశ్చైవ చ్యవనో యవనో భృగు: శైనకోష్టాదశ హ్యేతే జ్యోతిష శాస్త్ర ప్రవర్తకా: అని మన ప్రాచీన జ్యోతిష సిద్ధాంత కారుల గురించి శ్లోకాధారం. తర్వాతి కాలంలో, భాస్కరాచార్యుడు, వరాహమిహిరుడు, బ్రహ్మ గుప్తుడు, ఆర్యభట్టు తదితర సిద్ధాంత గ్రంథ కర్తలు ఎందరో ఉన్నారు. వరాహ మిహిరుడు తదితరులు పంచాంగ రూపంలో రాయడానికి అవసరమైన, విధానాలను రూపొందించారు. వాటిని తంత్ర గ్రంథాలు అంటారు. గణేశ దైవజ్ఞాది పండితులు కరణ గ్రంథాలను రచించారు. పంచాంగ గణన సులభం చేశారు. ప్రస్తుత కాలంలో, గ్రహలాఘవం, గణకానందం, నర కంఠీరవం, తిథి రత్నావళి, తిథి చంద్రిక తదితరాలు అందుబాటులో ఉన్నాయి.

మానవుడు దైనందిన జీవితంలో ఎన్నో రకాల పనులు చేస్తూ ఉంటాడు. అవి ఎలాంటి ఆటంకాలు లేకుండా, సత్ఫలితాలు పొందడానికి, విజయవంతంగా పూర్తి కావడానికి ఉచిత సమయంలో, ప్రారంభించడం అవసరం. కాల ప్రవాహంలో ఎలాంటి సమయం, సదరు వ్యక్తికి అనుకూల లేదా వ్యతిరేక ఫలితాలను ఇస్తుందో, తెలుసు కోడానికి పంచాంగం ఉప యుక్తమవుతుంది. ప్రధానంగా భారత దేశంలో, ప్రతి శుభ, అశుభ కార్యక్రమానికి పంచాంగం ద్వారా ముహూర్తాన్ని లెక్కించి, దానిని ఆచరించడం అనాదిగా వస్తున్న ఆచరణ. పంచాంగాన్ని విశ్వసించే మానవుడు, జన్మించింది మొదలు మరణించే వరకు, ప్రతి కార్యక్రమంలో పంచాంగాన్ని అనుసరిస్తున్నాడు. ఒకనాడు యజ్ఞ, యాగాది క్రతువులకు, సాంప్రదాయ సత్కర్మలకు ముహూర్తాలు నిర్ణయిం ప బడగా, నేడు బారసాల, కేశఖండనం, వివాహం, నామకరణం,గృహాది నిర్మాణ ప్రారంభాలు, ప్రవేశాలు, వ్రతాలు, పూజలు, ఒక్కటేమిటి అన్నింటికీ, హైందవ జీవన విధానంలో పంచాంగానికి విడదీయలేని, సంబంధం అనుబంధం ఉంది.

# బాబాయ్‌ని చంపిన అబ్బాయిలకు జైలు ఖాయం

వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులను కాపాడేందుకు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన బృందం చేస్తున్న ప్రయత్నాలను చూసి రాష్ట్ర ప్రజలు అసహ్యించుకుంటున్నారని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "బాబాయ్‌ని అత్యంత పాశవికంగా చంపేసిన అబ్బాయిలకు త్వరలోనే జైలు శిక్ష పడుతుంది" అని ఆమె జోస్యం చెప్పారు. ఇవాళ మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.కడప ఎంపీ అవినాశ్ రెడ్డి ఇటీవల నిర్వహించిన ప్రెస్ మీట్ మొత్తం తాడేపల్లి ప్యాలెస్ రాసిన స్క్రిప్ట్ ప్రకారమే సాగిందని అనురాధ విమర్శించారు. "కడప ఎంపీ సీటు కోసమే వివేకా హత్య జరిగిందని జగన్ సొంత చెల్లెలు వైఎస్ షర్మిల సీబీఐకి వాంగ్మూలం ఇచ్చారు. దీనిపై జగన్ గానీ, అవినాశ్ గానీ ఎందుకు నోరు మెదపడం లేదు? న్యాయం కోసం పోరాడుతున్న సునీతమ్మపై కుట్రలు చేయడం సిగ్గుచేటు" అని మండిపడ్డారు.హత్య జరిగిన రోజు చోటుచేసుకున్న పరిణామాలను అనురాధ గుర్తుచేశారు. "ఆ రోజు సాక్షి ఛానల్‌లో రెండు గంటలకోసారి వార్త మార్చారు. గుండెపోటుతో మొదలుపెట్టి, చివరకు హత్య అని తేల్చారు. ఇదంతా జగన్ డైరెక్షన్‌లోనే జరిగింది. తెల్లవారుజామున 5 గంటలకే హత్య విషయం జగన్‌కు తెలిసినా, ఆయన నింపాదిగా 8 గంటల పాటు కారులో ప్రయాణించారు. ఆ ప్రయాణ సమయంలోనే 'రక్తం తుడిచేయండి, కుట్లు వేయండి' అని ఫోన్‌లో ఆదేశాలు ఇచ్చింది నిజం కాదా?" అని ఆమె నిలదీశారు. ప్రతిపక్ష నేతగా సీబీఐ విచారణ కోరిన జగన్, ముఖ్యమంత్రి అయ్యాక వద్దనడం ఆయన ద్వంద్వ నీతికి నిదర్శనమన్నారు. సీబీఐ అరెస్టు నుంచి తప్పించుకోవడానికి అవినాశ్ రెడ్డి కర్నూలు ఆసుపత్రిలో దాక్కోవడాన్ని రాష్ట్ర ప్రజలు చూశారని అనురాధ పేర్కొన్నారు. కేసును నీరుగార్చేందుకు స్వయంగా జగనే, చనిపోయిన వివేకానంద రెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడటం అత్యంత దారుణమని అన్నారు. "అవినాశ్ రెడ్డి చెప్పినట్టు ఇది 'మర్డర్ ఫర్ గెయిన్' కాదు, ఇది 'మర్డర్ ఫర్ వైసీపీ పొలిటికల్ గెయిన్'. వైసీపీ రాజకీయ లబ్ధి కోసమే ఈ హత్య జరిగింది" అని ఆమె విమర్శించారు. ఎన్ని కుట్రలు పన్నినా సునీతకు న్యాయం జరిగి తీరుతుందని, హత్య వెనుక సూత్రధారులు, సాక్ష్యాలు తారుమారు చేసిన వారు ఎంతటి వారైనా శిక్ష అనుభవించక తప్పదని అనురాధ హెచ్చరించారు.

### పోలవరం నిర్వాసితుల త్యాగం మరువలేనిది..

# వారిని గుండెల్లో పెట్టుకుంటాం

- మొదటి పేజి తరువాయి

పోలవరం నిర్వాసితులతో సమావేశమైన సీఎం, భూసేకరణ, పునరావాస ప్యాకేజీ కింద మూడో విడతగా రూ.226.61 కోట్ల చెక్కును వారికి అందజేశారు. ఉగాది పండుగను పురస్కరించుకుని ఈ మొత్తాన్ని నేరుగా నిర్వాసితుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన డయాఫ్రాం వాల్ పనులు వారం రోజుల్లో పూర్తి కానున్నాయని ఆయన ప్రకటించారు.

**21 నెలల్లో రూ.1943 కోట్ల పరిహారం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వాసితులకు అండగా నిలుస్తోందని, గత 21 నెలల్లో మూడు విడతల్లో పరిహారం అందించామని సీఎం వివరించారు. 2025 జనవరిలో సంక్రాంతి కానుకగా తొలి విడత రూ.800 కోట్లు, గత ఏడాది దీపావళికి రెండో విడతగా రూ.916 కోట్లు, తాజాగా ఉగాది సందర్భంగా మూడో విడతగా రూ.226.6 కోట్లు జమ చేశామని తెలిపారు. ఈ 21 నెలల కాలంలో మొత్తంగా 26,149 మంది నిర్వాసితులకు రూ.1943 కోట్లు చెల్లించినట్లు స్పష్టం చేశారు. నిర్వాసితుల సంక్షేమం కోసమే రంపచోడవరం నియోజకవర్గాన్ని పోలవరం జిల్లాగా ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

**గత పాలకుల వల్లే ప్రాజెక్టు ఆలస్యం**

గత పాలకుల నిర్లక్ష్యం, అనాలోచిత నిర్ణయాల వల్లే డయాఫ్రాం వాల్ తీవ్రంగా దెబ్బతిన్నదని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు నిపుణులతో అధ్యయనం చేయించి, సుమారు రూ.1000 కోట్లతో కొత్త డయాఫ్రాం వాల్‌ను నిర్మిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ చేతగానితనం వల్లే పోలవరం ప్రాజెక్టు 6-7 ఏళ్లు ఆలస్యమైందని, కాంట్రాక్టర్లను మార్చకుండా ఉంటే ఇప్పటికే పూర్తయ్యేదని విమర్శించారు. వరదల్లో ప్రజలు మునిగిపోతున్నా నాటి పాలకులు పట్టించుకోలేదని, ప్రాజెక్టు ఏమైనా పర్వాలేదన్న అహంకారంతో వ్యవహరించారని మండిపడ్డారు.

**నిర్మాణ పనులు, పునరావాసం వేగవంతం**

వచ్చే ఏడాది ఉగాది తర్వాత రెండు నెలల్లోనే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి, రాష్ట్ర ప్రజల దశాబ్దాల కలను సాకారం చేస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి గోదావరి పుష్కరాలు నిర్వహించే గౌరవం తనకు దక్కిందని, పుష్కరాల కంటే ముందే ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని అన్నారు. ప్రాజెక్టులో భాగంగా 75 పునరావాస కాలనీలు నిర్మిస్తుండగా, ఇప్పటికే 26 పూర్తి అయ్యాయని, మిగిలినవి నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. 2027 ఏప్రిల్ నాటికి నిర్వాసితులందరికీ పక్కా ఇళ్లతో పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇంటి నిర్మాణం కోసం రూ.3.5 లక్షలు, ఇంటి జాగా కోసం ఇచ్చే పరిహారాన్ని రూ.2 లక్షలకు పెంచామని తెలిపారు. నిర్వాసిత యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తామని కూడా సీఎం హామీ ఇచ్చారు.

ప్రభుత్వం అందిస్తున్న పరిహారంతో తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుపడుతున్నాయని నిర్వాసితులు ముఖ్యమంత్రికి వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే తమకు న్యాయం జరిగిందని, తమ ఖాతాల్లోకి డబ్బులు వస్తున్నాయని చెబుతూ పలువురు మహిళలు భావోద్వేగానికి గురయ్యారు. చంద్రబాబే కలకాలం సీఎంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, ఆర్ అండ్ ఆర్ అధికారులు పాల్గొన్నారు.

# లాకప్‌లో నన్ను శారీరకంగా, మానసికంగా హింసకు గురి చేశారు

- మొదటి పేజి తరువాయి

ఉన్నప్పటికీ, రాజకీయ ఒత్తిళ్లతో తనను 18 రోజుల పాటు సెంట్రల్ జైల్లో ఉంచేలా పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టారని మండిపడ్డారు. ఇది సుప్రీంకోర్టు గత తీర్పులకు పూర్తి విరుద్ధమని పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేశ్ చెబితేనే తనను కోర్టులో ప్రవేశ పెట్టారని మండిపడ్డారు.

తనను లాకప్‌లో ఉంచిన సమయంలో పోలీసులు శారీరక, మానసిక హింసకు గురిచేశారని, దీనిపై న్యాయపోరాటం చేస్తానని అంబటి అన్నారు. తన నివాసం, వాహనాల మీద ఏడు గంటల పాటు దాడి జరుగుతుంటే పోలీసులు అడ్డుకోకుండా ప్రేక్షక పాత్ర వహించారని, కానీ దాడి చేసిన వారికి మాత్రం వెంటనే స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది కేవలం పవన్ కల్యాణ్ కి మాత్రమే పరిమితమైందని... సామాన్య ప్రజలకు, ప్రతిపక్షాలకు ఇది 'ఆటవిక పాలన'గా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని, పోలీసు వ్యవస్థను మేనేజ్ చేస్తే ఏమైనా చేయొచ్చనే అరాచక వాతావరణం నెలకొందని అంబటి దుయ్యబట్టారు. న్యాయవ్యవస్థపై తనకు నమ్మకం ఉందని, ఎంతదూరమైనా వెళ్లి పోరాడతానని స్పష్టం చేశారు.

### అతడు బలహీనుడు, వెళ్లిపోవడం మంచిదే!..

# కౌంటర్ టెర్రరిజం చీఫ్ రాజీనామాపై ట్రంప్ వ్యాఖ్యలు

### జో కెంట్ రాజీనామాపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

### భద్రతా వ్యవహారాల్లో కెంట్ విఫలమయ్యారని ఆరోపణ

### ఇరాన్ విధానాలపై అమెరికా ప్రభుత్వంలో తీవ్ర విభేదాలు



'అతడొక బలహీనుడు, యుద్ధ వ్యూహాల విషయంలో పనికిరాడు! అలాంటి వ్యక్తి వైదొలగడం దేశానికి మంచిదే!" అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. తన ప్రభుత్వంలో అత్యంత కీలకమైన కౌంటర్ టెర్రరిజం చీఫ్ జో కెంట్ రాజీనామాపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ తీవ్ర వ్యాఖ్యలతో అమెరికా ప్రభుత్వంలో ఇరాన్ విధానాలపై నెలకొన్న అంతర్గత పోరు ఒక్కసారిగా బట్టబయలైంది.పశ్చిమాసియాలో ఇరాన్‌తో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ, ట్రంప్ సర్కార్ అనుసరిస్తున్న దూకుడు విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ జో కెంట్ తన పదవికి రాజీనామా సమర్పించారు. ఇరాన్‌పై దాడులు, ఆ దాడుల్లో అమాయక పౌరుల మరణాలు, ప్రాంతీయ అస్థిరత వంటి అంశాలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినట్లు వైట్‌హౌస్ వర్గాల కథనం. వ్యూహాత్మక విభేదాలు తారస్థాయికి చేరడంతోనే ఆయన ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

**ట్రంప్ నిప్పులు..**

ఒక కీలక అధికారి రాజీనామాపై సంయమనం పాటించాల్సింది పోయి, ట్రంప్ తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. "జో కెంట్ రాజీనామాను నేను స్వాగతిస్తున్నాను. దేశ భద్రత విషయంలో మెతక వైఖరి అవలంబించే వారికి నా ప్రభుత్వంలో స్థానం లేదు. కఠిన నిర్ణయాలు తీసుకునే ధైర్యశాలురే నాకు కావాలి. కెంట్ వంటి వారు ఇక్కడ సరిపోరు. అతడు వెళ్లిపోవడం చాలా మంచిదైంది" అని ట్రంప్ ఘాటుగా వ్యాఖ్యానించారు. సొంత అధికారిపై అధ్యక్షుడే ఈ స్థాయిలో విమర్శలు చేయడం అమెరికా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

**బయటపడ్డ భిన్నాభిప్రాయాలు..**

ఈ రాజీనామా, ఆ తర్వాత ట్రంప్ వ్యాఖ్యలతో ఇరాన్ విషయంలో వైట్‌హౌస్‌కు, భద్రతా, నిఘా వర్గాలకు మధ్య తీవ్రమైన అగాధం ఏర్పడినట్లు స్పష్టమవుతోంది. క్షేత్రస్థాయి వాస్తవాలను, భవిష్యత్ పర్యవసానాలను భద్రతా అధికారులు వివరిస్తుంటే, రాజకీయ ప్రయోజనాల కోసం దూకుడుగా ముందుకు వెళ్లాలని ట్రంప్ యంత్రాంగం భావిస్తోందనడానికి ఈ ఘటనే నిదర్శనం. అయితే, తన దూకుడు తగ్గించే ప్రసక్తే లేదని, ఇరాన్‌కు తగిన గుణపాఠం చెప్పి తీరుతామని ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఈ పరిణామం అమెరికా అంతర్గత రాజకీయాల్లోనే కాకుండా, మధ్యప్రాచ్య భౌగోళిక రాజకీయాలపై కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఢిల్లీలో ఎదురుపడిన సీఎం రేవంత్ రెడ్డి, వైసీపీ నాయకురాలు రోజా

- మొదటి పేజి తరువాయి

ఉన్న విషయం తెలిసిందే. అదే సమయంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసేందుకు రోజా పార్లమెంటు భవనానికి వచ్చారు. ఈ సందర్భంగా ఇరువురు తారసపడ్డారు.రోజాను పలకరించిన రేవంత్ రెడ్డి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రేవంత్ రెడ్డితో వెంట ఉన్న నాయకులు ఏదో ప్రశ్నించగా, తాను పని మీద వచ్చానని ఆమె సమాధానం చెప్పారు. ఆ తర్వాత రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని రోజా పలకరించారు.

# 71 ఎకరాల వక్ఫ్ భూమిపై నారా లోకేశ్ కన్ను పడింది

- మొదటి పేజి తరువాయి

వేతనం ఇస్తామని జగన్ హామీ ఇచ్చారని... చెప్పినట్టుగానే అధికారంలోకి రాగానే ఇచ్చారని తెలిపారు. 50 ఏళ్లు దాటిన ముస్లింలకు పెన్షన్ ఇస్తానన్న చంద్రబాబు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈద్గాలు, ఖబరిస్థాన్ లకు భూములు ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు.

చినకాకాని వద్ద ఉన్న 71 ఎకరాల వక్ఫ్ భూమిపై మంత్రి నారా లోకేశ్ కన్ను పడిందని, పరిశ్రమల పేరుతో ఆ భూములను లాక్కునేందుకు జీవో ఇచ్చారని ఆరోపించారు. రాజధానిలో వేల ఎకరాలు ఉండగా వక్ఫ్ భూములే ఎందుకు కావాలని ప్రశ్నించారు. 1870 మంది హజ్ యాత్రకు వెళ్తే కేవలం 72 మందికే చంద్రబాబు ఆర్థిక సాయం చేశారని... ఈ ఏడాది వెళ్తున్న 2005 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున సాయం చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడలో హజ్ హౌస్ నిర్మాణం ఇప్పటికీ కాగితాలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ముస్లింల విషయంలో చంద్రబాబు ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నారని విమర్శించారు.

### విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలపై

# అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన

- మొదటి పేజి తరువాయి

జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకాలు పూర్తయినట్లు వెల్లడించారు. జోన్ ప్రధాన కార్యాలయం భవనం పునాది పనులు పూర్తయినట్లు తెలిపారు. అలాగే, ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు రైల్వే లైన్‌కు రూ.2,047 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రూ.70,232 కోట్లతో రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని అన్నారు.

## సౌదీ, ఖతార్, యూఏఈలోని చమురు, గ్యాస్ కేంద్రాలపై కొన్నిగంటల్లో దాడులు చేస్తాం

- మొదటి పేజి తరువాయి

పొరుగున ఉన్న దేశాల్లోని చమురు, గ్యాస్ కేంద్రాలపై మరికొన్ని గంటల్లో దాడులు చేయనున్నట్లు తెలిపింది. ఇరాన్‌లోని అతిపెద్ద గ్యాస్ ఫీల్డ్ అయిన సౌత్ ఫార్స్ మౌలిక సదుపాయాలపై దాడి జరిగింది. దీనికి ఇజ్రాయెల్, అమెరికా కారణమని ఇరాన్ ఆరోపించింది. అలాగే ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల్లో ఇరాన్ నిఘా వ్యవహారాల మంత్రి ఇస్మాయిల్, సీనియర్ భద్రతా అధికారి అలీ లారిజానీ, బసీజ్ ఫోర్స్ అధిపతి జనరల్ గులాం రెజా సాల్మనీ మృతి చెందారు. తమ దేశానికి చెందిన కీలక నాయకులు మృతి చెందడంతో ఇరాన్ తీవ్ర హెచ్చరికలు చేస్తోంది.

# 80,886 మెట్రిక్ టన్నుల ముడి చమురుతో భారత్ చేరుకున్న 'జగ్ లాడ్కీ'

- మొదటి పేజి తరువాయి

పొడవు 274.19 మీటర్లు, వెడల్పు 50.04 మీటర్లుగా ఉంది.ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో, ప్రపంచవ్యాప్తంగా ఇంధన ఆందోళనలు కొనసాగుతున్నాయి. అయితే మనవద్ద ఇంధన నిల్వలు ఉన్నాయని, ఆందోళన అవసరం లేదని ప్రభుత్వం చెబుతోంది.మార్చి 14న ఫుజైరాలోని ఆయిల్ టెర్మినల్‌పై ఇరాన్ దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. 'జగ్ లాడ్కి' అదే సమయంలో అక్కడ ఇంధనం నింపుకుంటోంది. ఇంధనం నింపుకున్న అనంతరం ఈ నౌక అక్కడి నుంచి బయలుదేరి సురక్షితంగా భారత్ చేరుకుంది. ముర్బన్ క్రూడ్‌తో నిండిన ఈ నౌక మూడు రోజుల ప్రయాణం అనంతరం గుజరాత్ తీరానికి చేరుకుంది.

ఇప్పటికే శివాలిక్, నందాదేవి నౌకలు హర్మూజ్ జలసంధిని గుండా ప్రయాణించి సురక్షితంగా భారత్ చేరుకున్నాయి. ఈ నౌకలు ఎల్పీజీ గ్యాస్‌ను తీసుకువచ్చాయి. సముద్రమార్గంలో జరిగే చమురు రవాణాలో ఐదవ వంతు హర్మూజ్ జలసంధి ద్వారా ఉంటుంది.

## దివ్యాంగులు ఉచిత బస్సును లాంచనముగా ప్రారంభించిన మంత్రి సంధ్యారాణి

**సాలూరు పెన్ పవర్ మార్చి 18:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యము కల్పించారని మంత్రి సంధ్యారాణి అన్నారు. దివ్యాంగులు ఆరోగ్య సమస్యలు కారణంగా జిల్లా కేంద్ర ఆస్పత్రికి వెళ్లిన సమయంలో వారి ఆర్థిక ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథంతో వికలాంగులకు చంద్రబాబు నాయుడు ఉచిత బస్సు ప్రయాణము కల్పించారని అన్నారు. బుధవారం మధ్యాహ్నం సాలూరు ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో వికలాంగులతో సమావేశము ఏర్పాటు చేసి వికలాంగులను దివ్యాంగులు భగవంతుని బిడ్డలని అన్నారు. వారిని మంచి మనసుతో మనము ఆదరించాలని అన్నారు. దివ్యాంగులతో మంత్రి సంధ్యారాణి బస్సులో ప్రయాణం చేశారు వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు నిమ్మది తిరుపతరావు పాచిపెంట మండలం అధ్యక్షులు గూడెపు యుగం గారు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ



సాలూరు మండల అధ్యక్షులు ఆమదాల పరమేశ్వరరావు పాచిపెంట మండలం తెలుగుదేశం నాయకులు గంట భాస్కరరావు పాల్గొన్నారు

# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం




**విశాఖలో "దివ్యాంగ శక్తి" ఘన ప్రారంభం**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 18 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక "దివ్యాంగ శక్తి" పథకం విశాఖపట్నంలోని మద్దిలపాలెం ఆర్టీసీ డిపో వద్ద బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ పాల్గొని జెండా ఊపి బస్సులను ప్రారంభించా రు. అనంతరం దివ్యాంగులతో కలిసి కొంత దూరం ప్రయాణం సాగించారు.ఈ కార్యక్రమం లో భాగంగా సదరం సర్టిఫికెట్ ఆధారంగా ఆర్టీసీ యాప్ ద్వారా దివ్యాంగులకు బస్సు పాస్‌లు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించారు. ట్రిమ్ మిషన్ ద్వారా టికెట్ జెనరేషన్‌ను ప్రారంభించి, తూర్పు నియోజకవర్గం నుంచి తొలి టికెట్ జారీ చేశారు. అనంతరం గాజువాక, ఉత్తర, దక్షిణ నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులకు టికెట్లు అందజేశారు.జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ మాట్లాడుతూ "స్త్రీ శక్తి" పథకం ద్వారా మహిళలకు, "దివ్యాంగ శక్తి" ద్వారా దివ్యాంగు లకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు పరిమిత రాయితీలు మాత్రమే ఉన్నప్పటికీ, ఇకపై సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రె స్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సేవల్లో ఉచిత ప్రయాణం అందుబాటులోకి వచ్చిందన్నారు. అంతర్రాష్ట్ర సర్వీసుల్లో 50 శాతం రాయితీ కొనసాగుతుందని చెప్పారు. 40 శాతం పైగా వైకల్యం ఉన్న 21 కేటగిరీల దివ్యాంగులకు ఈ పథకం వర్తిస్తుందని వివరించారు. 100 శాతం అంధత్వం, మానసిక వికలాంగుల కోసం ఎస్కార్ట్‌కు 50 శాతం రాయితీ ఉంటుం దని తెలిపారు.జిల్లాలోని 720 బస్సుల్లో 580 బస్సులను స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి పథకాల కోసం కేటాయించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ పథకం దివ్యాంగులకు స్వేచ్ఛాయుత ప్రయాణా నికి దోహదం చేస్తుందని, అందరి సహకారంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ, మ్యానిఫెస్టోలో లేకపోయినా దివ్యాంగుల సంక్షేమం కోసం ఈ కొత్త పథకాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలతో పాటు మహిళల కోసం "స్త్రీ శక్తి", ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందిస్తు న్నామని, ఇప్పుడు దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ సంక ల్పానికి నిదర్శనమన్నారు.ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో "స్త్రీ శక్తి" పథకం విజయవంతంగా అమలవుతోందని, సుమారు 4.5 లక్షల మహిళ లు లబ్ధి పొందుతున్నారని చెప్పారు. అదే తర హాలో "దివ్యాంగ శక్తి" పథకం కూడా విజయవం తం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ మహిళల తర్వాత ఇప్పుడు దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం అభినంద నీయమన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని, ఈ పథకం దివ్యాంగులకు ఉపశమనం కలిగిస్తుంద ని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్‌ఎం అప్పలనాయు డు, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కె. కవిత, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, దివ్యాం గులు పాల్గొన్నారు.

# ఘనంగా అవంతి ఇంజనీరింగ్
# కళాశాల రజితోత్సవ వేడుకలు




✷ పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 18) :**అనకాపల్లిజిల్లా, మాకవరపాలెం అవంతి ఇంజనీరింగ్ కళాశాల రజితోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. అవంతి విద్యా సంస్థల వ్యవస్థాపకులు, మాజీ శాసన సభ్యులు, మాజీ పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, గౌరవ అతిథిగా జె.ఎన్.టి.యు, విజయనగరం ఉపకులపతి ప్రొఫెసర్ వి.వి. సుబ్బారావు, ప్రత్యేక అతిధులుగా శ్రావణి షిప్పింగ్ సర్వీసెస్,విశాఖపట్నం మేనేజింగ్ డైరెక్టర్ జి.సాంబశివరావు, అనకాపల్లి జిల్లా పరిశ్రమల అధికారి పి.కె.పి ప్రసాద్, టాటా కన్సుల్టెన్సీ డా. రామరాజు పూసపాటి, అవంతి విద్యా సంస్థలు వైస్ ప్రెసిడెంట్ ఎం.వి.ఎస్ నందీష్, జనరల్ సెక్రటరీ డా ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ ఐ.శ్రావణ్ కుమార్, ప్రిన్సిపాల్ డా.సి.మోహనరావు హాజరయ్యారు. చింతకాయల అయ్యన్నపాత్రుడు మరియు అతిధులు నూతనంగా నిర్మించిన సిల్వర్ జూబ్లీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మనం నివసిస్తున్న ఈ గ్రామీణ ప్రాంతంలో 25 సంత్సరాల క్రితం సాంకేతిక విద్య అభ్యసించడానికి దూర ప్రాంతాలంకు వెళ్లి చదుకోవలసిన పరిస్థితి ఉండేదని, ఈ పరిస్థితులలో మన ప్రాంత సాంకేతిక అక్షరాస్యత పెంచి ఉపాధి అవకాశాలు పెంచేందుకు శ్రీనివాసరావు ముందడగుతో ఈ కళాశాల 2001 లో శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కళాశాల స్థాపన ద్వారా ప్రాంతీయ వాసులకు ఎంతోమంది ఉపాధి కలిగిందని తద్వారా ప్రాంత అబివృద్ధి జరిగిందని చెప్పారు. యువత వచ్చిన అవకాశలు అంది పుచ్చుకోవాలని సూచించారు. అమ్మ నాన్న పిలుపులో ఆప్యాయత ఉందని, మధురమైన మాతృభాషను మర్చిపోవదద్దని చెప్పారు.

అవంతి విద్యా సంస్థలు వ్యవస్థాపకులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం ప్రస్తుత శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు చేతులమీదుగా స్థాపించిన ఈ కళాశాల ఎంతో మంది విద్యార్థులకు సాంకేతిక విద్య అందించడం ఏంతో గర్వకారణమని అన్నారు. ఈ కళాశాలను అయ్యన్నపాత్రుడు ఆశీస్సులతో విశ్వ విద్యాలయంగా అబివృద్ధి చేస్తాననే ఆశ భావం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. మోహనరావు మాట్లాడుతూ అవంతి ఇంజనీరింగ్ కళాశాల 2001 లో స్థాపించి 25 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తిచేసుకుని రజతోత్సవ వేడుకలు జరుపుకుంటున్న ఈ కళాశాల ఎన్.బి.ఎ, నాక్ విద్య ప్రామాణిక సంస్థలతో ఉత్తమ రేటింగ్ పొంది, 2024 లో 10 సంవత్సరాల పాటు స్వయంప్రతిపత్తి హోదా కూడా సాధించిందన్నారు. సుమారు పది వేల మంది ఇంజనీర్స్ ను తయారుచేసి, 8300 మందికి పైగా ప్రముఖ వ్యాపార సంస్థలో ఉదోగాలు కల్పించామని చెప్పారు. ఈ కళాశాల ఇటువంటి మైలు రాళ్లను ఎన్నో దాటాలని మనస్ఫూర్తిగా ఆసిస్తూ, కళాశాల అభివృద్ధిని వివరించారు. అనంతరం అవంతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. మోహనరావు ముఖ్య అతిధులను సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఐపిఎల్ తరహాలో ప్రారంభించిన క్రికెట్ టోర్నమెంట్, అవంతి క్రికెట్ కార్నివాల్ మూడు నెలలపాటు 10 జట్ల మధ్య 75 పోటీలు జరిగాయి. ఈ పోటీలలో గెలుపొందిన లీగ్ అఫ్ లెజెండ్స్ జట్టుకు శాసన సభాపతి అయ్యన్న చేతులమీదుగా ట్రోఫీ అందచేశారు. అవంతి రజితోత్సవ వేడుకులను పురస్కరించుకొని విద్యార్థినీ, విద్యార్థులకు వాలీబాల్, ఖో-ఖో మరియు త్రో బాల్ వంటి పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రం ఆకస్మిక తనిఖీ

✷ ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు హితవు
✷ జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. మార్చి 18 :** విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి సూచించారు. బుధవారం జియ్యమ్మవలస మండలం తల్లాడమ్మ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన తాగునీరు, వెలుతురు, ఫ్యాన్లు వంటి కనీస వసతులను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ కఠినంగా అమలు చేయాలని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు తావులేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఇన్విజిలేటర్లను ఆదేశించారు. పరీక్షా గదుల్లో విద్యార్థులను గమనిస్తూ, వారిలో భయాందోళనలు తొలగించేలా ఇన్విజిలేటర్ల ప్రవర్తన ఉండాలని పేర్కొన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రతి కేంద్రంలోనూ ఏఎన్ఎంలు అందుబాటులో ఉండాలని, అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు.



ఈ తనిఖీలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, మండల విద్యాశాఖాధికారి, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, రెవెన్యూ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

✷ జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. మార్చి 18:** శ్రీ పరాభవ నామ సంవత్సరాదిని పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికి జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆనందంతో జీవించాలని, జిల్లా ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

పరాభవ నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని నేడు అనగా గురువారం ఉదయం ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. స్థానిక శ్రీ మన్నార్ రాజగోపాల స్వామి ఆలయంలో జిల్లా స్థాయి ఉగాది వేడుకల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అయన తెలిపారు. కావున శ్రీ



పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల్లో ప్రజలందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోరారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి గిరిజన శాఖ మంత్రి జీ సంధ్యారాణి

**సాలూరు పెన్ పవర్ మార్చ్18 :** మహిళలు అన్ని రంగాలలో పారిశ్రామిక వ్యాప్తంగా ఎదగాలని గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి అన్నారు. సాలూరు మండల పరిషత్తు కార్యాలయములో బుధవారం ఉదయం ఎంపీడీవో జి పార్వతి అధ్యక్షతన డ్వాక్రా మహిళలకు సమావేశము నిర్వహించారు.

మహిళలు అభివృద్ధి కోసం వెలుగు సంస్థ ద్వారా రుణాలు మంజూరు చేశామని మంత్రి సంధ్యరాణి అన్నారు. వాటిని కుటీర తరహా చిన్న పరిశ్రమ ఏర్పాటు చేసుకొవాలని, కోళ్ల పరిశ్రమ, కాయ కూరలు వ్యాపారము, పాడి పరిశ్రమ, ఏర్పాటు చేసుకుని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. గత శాసన సభ ఎన్నికల్లో సాలూరు నియోజకవర్గం పరిధిలో 14 వేల ఐదువందల ఓట్లు మెజార్టీతో తనని గెలిపించారని అన్నారు. సాలూరు మండలంలో సాలూరు మండలంలో 98 శాతం అప్పటిలో వైసిపి సర్పంచులు గెలుపొందారని, ప్రజలను మభ్యపెట్టి ఓట్లు సంపాదించుకున్నారని అన్నారు. సర్పంచులు పదవీకాలంలో తమ గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా సాలూరు మండలం అభివృద్ధికి నాలుగు వందల కోట్ల రూపాయలు మంజూరు చేసి డోలీలు మోతలు లేకుండా ప్రతి గిరిజన కొండలపై ఉన్న గ్రామాలకు రహదారి సౌకర్యం కోసం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసి రహదారులు నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. అంతే కాకుంగా గిరిజన గ్రామాలకు తాగునీరు సౌకర్యం కల్పించామని అన్నారు. సాలూరు మండలంలో 28 పంచాయతీలకు పారిశుద్ధ్య నిర్వహణ నెలవారి జీతాలు అందజేశామని తెలిపారు. రెండేళ్ల కాలములో అన్ని గ్రామాలకు కనీస సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తూ ఉన్నామని రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులు ఖాతాల్లో దశలవారీగా 20వేల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో వితంతువులకు వృద్ధులకు 4వేల రూపాయలు పెన్షన్ ఇస్తున్నారని పొరుగు రాష్ట్రం ఒడిస్సాలో వెయ్యి రూపాయలు చత్తీస్‌గఢ్ లో 500 రూపాయలు పెన్షన్ ఇస్తున్నారని అన్నారు.. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు నాలుగు చక్రాలు వాహనాలు డస్ట్ బిల్లు పంచాయతీలు కంప్యూటర్లు మంత్రి సంధ్యారాణి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రతి గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత పాటించాలని కోరారు. కార్యక్రమానికి మక్కువ సాలూరు పాచిపెంట సాలూరు టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు సాలూరు పట్టణ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు హాజరు అయ్యారు



# పాడి పశువులకు త్రిబుల్ ఎస్ ఇంజక్షన్ తప్పనిసరి..

**డివిజన్ ఉప సంచాలకులు దామోదర్ రావు...**

చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 18 .. ఎదకు వచ్చిన ప్రతి పాడి పశువుకు త్రిబుల్ ఎస్ ఇంజక్షన్లు తప్పనిసరిగా రైతులు చేయించాలని ఆ శాఖ విజయనగరం డివిజన్ ఉపసంచాలకులు ఎన్ దామోదర్ రావు సూచించారు .చీపురుపల్లి మండలం పుర్రెయవలస గ్రామంలో ఆంధ్రప్రదేశ్ పశు ఘణా బివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖఆధ్వర్యంలో కృత్రిమ గర్భ దారణ ద్వారా పుట్టిన ఆడ దూడల ప్రదర్శన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ను గ్రామ సర్పంచ్ సారిక మోహనరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా విజయనగరం డివిజన్ ఉపసంచలకులు డా. ఎన్. దామోదర రావు దూడలను పరిశీలించి వాటి పోషణ విషయంలో తగు సూచనలు తెలియచేశారు. ప్రతి ఒక్కరూ ఎదకు వచ్చిన తమ పాడిపశువు త్రిబుల్ ఎస్ గర్భ దారణ ఇంజక్షన్ లు చేయించుకోవాలని రైతులు కి తెలియచేశారు. ఈ కార్యక్రమం లో 50 మంది రైతులు తమ దూడల ను ప్రదర్శించడం జరిగింది. పాడి రైతులకు బహుమతులు,మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. సిహెచ్.సుబ్రమణ్యం



చీపురుపల్లి సహాయసంచలకులు, డి ఎల్ డి ఏ డాక్టర్ జగదీశ్, డాక్టర్.హైమావతి, ఎల్ ఎస్ ఏ వాసు ఏ హెచ్ ఏ లు ,గోపాలమిత్ర గ్రామ ఉప సర్పంచ్ కంది అప్పలనాయుడు, కంది రమణ, సారిక రమణ,గురన సత్యం తదితరులు పాల్గొన్నారు..

# అసభ్యంగా ప్రవర్తిస్తే గట్టిగా ఎదిరించాలి

- విద్యార్థులకు 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్'పై అవగాహన
- డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె. హరిబాబు






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవ్ర, శ్రీకాకుళం. మార్చి 18:**బాలల భద్రత కోసం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నాల్సా) రూపొందించిన 'స్నేహపూర్వక న్యాయ సేవలు' వారి రక్షణకు ఎంతగానో దోహదపడతాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి కె. హరిబాబు తెలిపారు. బుధవారం ఆర్ట్స్ కాలేజీ రోడ్డులోని ఆర్సీఎం సెయింట్ జాన్స్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

బంధువులు, స్నేహితులు లేదా ప్రయాణాల్లో ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, శరీర భాగాలపై అనుచితంగా చేతులు వేసినా భయపడకుండా వెంటనే 'వద్దు' అని గట్టిగా చెప్పాలని ఆయన విద్యార్థినిలకు హితవు పలికారు. ఇటువంటి చర్యలు చట్టరీత్యా నేరమని, వీటికి కఠిన శిక్షలు ఉంటాయని వివరించారు.

ఆపదలో ఉన్నప్పుడు లేదా వేధింపులకు గురైనప్పుడు విద్యార్థులు వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీసు 100 లేదా ఉచిత న్యాయ సేవల నంబర్ 15100కు సమాచారం అందించాలని హరిబాబు సూచించారు. పిల్లలు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జి. ఇందిరా ప్రసాద్, సిస్టర్ జ్యోత్స్న, టి. సుమంజలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# చెప్పిందే చేసి చూపించే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు... ఎమ్మెల్యే కళా వెంకటరావు..



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 18**.. ఎన్నికల ముందు ప్రజలకు ఏ హామీలు అయితే ఇచ్చారో వాటిని శతశాతం నెరవేర్చి సుదీర్ఘ అనుభవం గల నాయకుడిగా గుర్తింపు పొందిన ముఖ్యమంత్రి మా చంద్రబాబు నాయుడు అని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లి లోని వికలాంగుల ఉచిత బస్సు సౌకర్యాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ గా సక్సెస్ చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పిందే చేస్తారని చేయబోయేదే చెప్తారని వ్యాఖ్యానించారు. అధికారం చేపట్టిన నాటి నుండి ఇప్పటివరకు పెన్షన్ల పెంపుదల, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు అన్నదాత సుఖీభవ, విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యా దీవెన, నిరుద్యోగులకు ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలను ఘనంగా చేపట్టారన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ప్రతి ఒక్కరిని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. తన తండ్రి బాటలోనే నారా లోకేష్ ప్రయాణిస్తూ ప్రజలకు మరిన్ని సేవలు అందజేస్తున్నారు అన్నారు. గతంలో జరిగిన దుష్ట పాలనను కూకటివేలతో పేకలించడానికి అప్పటిలో నారా లోకేష్ యువ గళం పాదయాత్ర చేపట్టారని. ఆ పాదయాత్రలో యువతకు ఇచ్చిన హామీలను నారా లోకేష్ నెరవేరుస్తున్నారని కాబోయే ముఖ్యమంత్రిగా నారా లోకేష్ ముందుకు సాగుతారని ఈ సందర్భంగా వివరించారు. అనంతరం వికలాంగులతో కలిసి కళా వెంకట్రావు బస్సులో ప్రయాణం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వికలాంగుల సహబంతి భోజన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వికలాంగులతో పాటు భోజనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు, డి డి ఓ కే హేమ సుందర్, ఆర్టీసీ అధికారులతో పాటు స్థానిక తెలుగుదేశం నాయకులు రౌతు కామ నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, పనస మణికంఠ, గరివిడి మండలం నాయకులు సారిపాక సురేష్ , పైల బలరాం, చీపురుపల్లి గరివిడి, మెరకముడుదాం, గుర్ల మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 13 వ వార్డు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

- శ్రీ పరాభవ నామ సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతూ :
- టిడిపి వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు



**విశాఖ తూర్పు,పెన్ పవర్, మార్చి 18:** తూర్పు నియోజకవర్గం 13 వ వార్డు అధ్యక్షుడు ఏరువాక సన్యాసిరావు,శ్రీ పరాభవ నామ సంవత్సర సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, నాయకులు వెలగపూడి ప్రతాపరుద్ర,కు 13వ వార్డు టిడిపి నాయకులకు కార్యకర్తలకు వార్డు ప్రజలకు, శ్రేయోభిలాషులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు, శ్రీ ప్రభావ నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రపంచంలో జరుగుతున్న అంతర్ యుద్ధాలు సద్దుమణిగి శాంతియుత వాతావరణం లో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు.

# మొక్కజొన్నకు మద్దతు ధర ఇవ్వాలి..



**జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బుద్ధరాజు రాంబాబు డిమాండ్..**

**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 18 ..** మొక్కజొన్న పండిస్తున్న రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బుద్ధరాజు రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం నాడు చీపురుపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొక్కజొన్న పంటకు 2400 మద్దతు ధర ఉండగా బయట మార్కెట్లో 1500 నుండి 1600 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని దీని కారణంగా రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసి మద్దతు ధరతో రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సుమారు 60 వేల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేస్తున్నారని ఆయన వివరించారు. ఒక ఎకరాకు సుమారు 40 క్వింటాల జొన్నలు దిగుబడి అవుతుండగా మార్కెట్లో మొక్కజొన్న రైతులను నిలువు దోపిడీ చేస్తున్న కారణంగా ఒక్కో రైతు ఎకరాకు సుమారు 24 వేల రూపాయలు నష్టపోతున్నాడని ఆయన అన్నారు. ఈనెల 23న జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మొక్కజొన్న రైతులతో మహాధర్నా చేపట్టినట్టు ఈ సందర్భంగా ఆయన వివరించారు. జిల్లా నలుమూల నుండి మొక్కజొన్న రైతులు ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రస్తుతం గ్రామాల వారీగా ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో మొక్కజొన్న రైతులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకుడు అంబల్ల గౌర్నాయుడు, జిల్లా కమిటీ సభ్యులు కరణం సన్యాసినాయుడు, ఎస్ సీతమ్ నాయుడు, కెల్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన.

- సామాజిక సేవలో ఆదివాసి గిరిజన సంఘం ముందంజ.
- రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర

**హుకుంపేట పెన్ పవర్ మర్చి 18:**హుకుంపేట మండలంలోని బూర్జ పంచాయతీ పరిధిలోని మజ్జివలస గ్రామంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించగా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పీపుల్స్ హెల్త్ సొసైటీ సౌజన్యంతో మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో ఈ శిబిరాన్ని ఆదివాసి గిరిజన సంఘం, ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ శిబిరాన్ని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యమాలతో పాటు సామాజిక సేవలో కూడా సంఘం ముందంజలో ఉంటుందని తెలిపారు. ఆదివాసుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తూనే వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

వైద్య శిబిరంలో డాక్టర్ భాగ్యరాజు, డాక్టర్ రిషి ఆధ్వర్యంలో వైద్య బృందం కంటి పరీక్షలు, బీపీ, షుగర్, కేన్సర్, ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించారు. బూర్జ పంచాయతీతో పాటు పరిసర గ్రామాల నుంచి



వచ్చిన అనేక మంది రోగులు పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు పొందారు.

రోగులు భారీ సంఖ్యలో హాజరై సేవలు పొందడంతో శిబిరానికి విశేష స్పందన లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎపిడెమిక్ సీజన్ దృష్ట్యా అల్లూరి జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను కొనసాగిస్తున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు వి. లక్ష్మణరావు, టి. కృష్ణరావు, పి. సోమన్న, బాలకృష్ణ, ఎంపీటీసీ మజ్జి హరి, వార్డు సభ్యుడు పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి




- ప్రకృతి లో ఒక రోజు కార్యశాల అవశరం
- మన జీవవైవిధ్యాన్ని మనమే పరిశీలించి కాపాడుకోవాలి
- ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం అవసరం
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ

**విజయనగరం మార్చి 18(పెన్ పవర్)**ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కోరారు. విజయనగరం జిల్లా లక్కవరపుకోట మండలం గొల్జాం ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు జి సుదర్శనం అధ్యక్షతన ఎపి నేషనల్ గ్రీన్ కార్ప్స్ నేతృత్వంలో ప్రకృతి లో ఒక రోజు కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రకృతి లో ఒక రోజు కార్యశాలలో పాల్గొనడం అవశరం అన్నారు. మన జీవవైవిధ్యాన్ని మనమే పరిశీలించి కాపాడుకోవాలి అని కోరారు. ప్రస్తుతం శీతోష్ణస్థితి వేడెక్కడం వల్ల కలిగే నష్టం అధిగమించడానికి ప్రతి విద్యార్థి పది మొక్కలు నాటి పెంచడం అవసరం అన్నారు.




తులసి నేచరల్స్ ప్రతినిధి సత్యన్నారాయణ మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం అవసరం అని వివరించారు. రసాయన క్రిమి సంహారకాలు, రసాయన ఎరువులు, రసాయన కలుపు తీత మందులు వినియోగించడం వల్ల భూమి, నీరు విషమయమై సమస్త జీవరాశికీ నష్టం ఏర్పడుతుంది అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తులసి నేచరల్స్ తూర్పాటి సత్యన్నారాయణ, మేంగొమేన్ అప్పాజీ లో నేతృత్వంలో మొక్కలు నాటారు. జెవి రత్నం నేతృత్వంలో పిచ్చుకల గూళ్ళు, నీటి పాత్రలు, పక్షులకు ఆహారం కోసం పాత్రలు తయారు చేయడం నేర్పించారు. ఎపి ఎన్ జి సి విజయనగరం జిల్లా సమన్వయకర్త బి వేణు ఉన్నత పాఠశాల వెనుక భాగంలో ఉన్న తోటలో వృక్షాలు, మొక్కలు, జీవజాతులు (ఫ్లోరా, ఫానా ) పరిశీలించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ జి శ్రీనివాసరావు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదుకుని సహకరించండి.. మూడేళ్లుగా మంచాన పడ్డ ఇంటి యజమాని.



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 18** . పేరా ప్లీజ్. అనే వ్యాధితో 2023 నుండి మంచానపడ్డ దువ్వూరి సాయి కృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలని తన భార్య దువ్వూరి లావణ్య బుధవారం నాడు తన ఇంటి వద్ద విలేకరులతో వాపోయారు. 2023 వరకు ఓ ప్రైవేట్ షాపులో పనిచేసుకుంటూ కుటుంబాన్ని తన భర్త పోషించే వారిని ఆ ఏడాది మార్చి నెల 28న అనారోగ్య కారణంతో మంచాన పడిన నాటినుండి తమ జీవనోపాధి కుంటిపడిందని వివరించారు. ఆ వ్యాధి కారణంగా పొట్ట భాగం నుండి క్రింది వరకు శరీరానికి ఎటువంటి స్పర్శ లేకుండా పోయిందని మంచానపడ్డ బాధితుడు కూడా వివరించారు. నాటినుండి ఇప్పటివరకు తిరగని ఆసుపత్రులు లేవని, వారు వాపోయారు. ఆ వ్యాధి కారణంగా 90 శాతం అంగవైకల్యం తో తాను బాధపడుతున్నానని బాధితులు వాపోయారు. రోజువారి మందులకు గాని, మంచాన పడ్డ తనకు డైపర్స్ కూడా మార్చుకోలేని ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని బాధితులు వాపోయారు తన అంగవైకల్యాన్ని నిర్ధారిస్తూ 90% ధ్రువీకరిస్తూ సంబంధిత వైద్యాధికారులు, సదరన్ నుండి ధృవీకరణ పత్రాన్ని అందజేసినప్పటికీ తనకు కనీసం పెన్షన్ కూడా మంజూరు కాకపోవడం బాధాకరమంటూ కన్నీటి పర్యంతమయ్యారు. పలుమార్లు జిల్లా అధికారులకు కూడా గ్రీవెన్స్ లో తమ సమస్యలు మొరపెట్టుకున్నప్పటికీ ఏ ఒక్కరు స్పందించలేదని, ఇటీవల. చీపురుపల్లి మండలం రావివలస పంచాయతీలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో కూడా తన అర్జీని సమర్పించారని లావణ్య వివరించారు, తమకు ఉండడానికి సొంత ఇల్లు గాని, చూసుకోవడానికి కడుపున పుట్టిన పిల్లలు గానీ, తమకు లేరని మదనపడ్డారు. తెలిసిన స్నేహితులు తమ ఇంటిలో ఉండడానికి అవకాశం కల్పించడంతో చీపురుపల్లిలో ఉంటూ అధికారులు సహకారం కోరుతున్నామని ఈ సందర్భంగా ఆమె వాపోయారు. పరిమార్లు స్థానిక శాసనసభ్యులు దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లామని శాసనసభ్యులు స్పందించి తమను ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు వివరించారు. మంచాన పడ్డ తనకు 52 ఏళ్ల వయసు ఉన్నప్పటికీ తన భార్య ఉచిత బస్సు సౌకర్యాన్ని ఉపయోగించుకుంటూ అధికారులు చుట్టూ తిరుగుతున్నారని బాధితులు వాపోయారు. 90 శాతం అంగవైకల్యం కలిగిన తనకు ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం.




**గుమ్మలక్ష్మీపురం,జియమ్మ వలస. మార్చి 18 పెన్ పవర్.** జియ్యమ్మవలస మండలం రావడ రామభద్రపురం గ్రామంలోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల క్రీడా మైదానంలో మన్యం లీగ్స్-2026 జిల్లా స్థాయి క్రికెట్ క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి హాజరై జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు యువతలో శారీరక ధృఢత్వం,క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. గ్రామ స్థాయిలో ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతలో ఐక్యత,క్రీడాస్ఫూర్తి,పోటీ తత్వం పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించే దిశగా పలు కార్యక్రమాలు చేపడుతోందని,గ్రామీణ ప్రాంతాల యువతకు తమ ప్రతిభను ప్రదర్శించే వేదికలు కల్పించడం లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,క్రీడా నిర్వాహకులు,ఉపాధ్యాయులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 66వ వార్డు అభివృద్ధి కార్యక్రమాలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**గాజువాక పెన్ పవర్, మార్చి 18:**జీవీఎంసీ 66 వార్డులో జరుగుతున్న అభివృద్ధి, కార్యక్రమాలకు వార్డులో 80 శాతం పనులు పూర్తి చేసుకున్న తరుణంలో కైలాష్ నగర్ లో ప్రధాన గడ్డలు ప్లాట్ ఫారం, రిటర్నింగ్ వాల్, తో పాటు నుంచి రైతు బజార్ ప్రాంతంలో ఉన్న రద్దీని దృష్టిలో పెట్టుకొని, రెండు బ్రిడ్జిలు వెడల్పు చేయుటకు, మెయిన్ రోడ్డు నుంచి గుడి వరకు బీటీ రోడ్డు, కైలాష్ నగర్ ప్రాంతంలో పెండింగ్ ఉన్న రోడ్లు డ్రైన్లు పనులు మొదలు కావడంతో పార్టీ శ్రేణులు దగ్గరుండి పరిశీలించారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం, రాష్ట్రంలో పెరుగుతున్న యువత భవిష్యత్తు, కుటుంబాల భద్రత, 100 శాతం న్యాయం జరగాలంటే ఈ కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ప్రజల చేతుల్లోనే ఉంది, కలిసికట్టుగా పని చేద్దాం మన రాష్ట్రాన్ని నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం అనే ఆశయంతో, 20 నెలల్లో గాజువాక నియోజకవర్గానికి 250 కోట్ల రూపాయలతో గాజువాక మొత్తం అభివృద్ధి పనులు జరిపిస్తూ ఇంకను, గాజువాకలో క్రీడా మైదానాల్ని, ముఖ్యంగా దయాల్ నగర్ వెంకటేశ్వర స్వామి టెంపుల్ ప్రాంతంలో, విశాఖపట్నం కైలాసగిరి ఎంత ఆహ్లాదకరంగా ఉందో అంతకుమించి భవిష్యత్తులో ఈ కొండ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిన గాజువాక శాసనసభ్యుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కి ప్రజల కృతజ్ఞతలు తెలియజేశారు.






## సేవలకు ప్రతిరూపం బ్రహ్మకుమారిస్

- ఘనంగా ఉగాది సంబరాలు
- పలువురు ప్రముఖులకు సత్కారాలు



**డాబా గార్డెన్స్ మార్చ్ 18 (పెన్ పవర్):**సమాజ సేవలో ప్రజాపిత బ్రహ్మకుమారి లు నిరంతరం విశేష సేవలు అందిస్తున్నారని వారు సేవలకు ప్రతిరూపమని విఎమ్ఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్.. విశాఖ జిల్లా బిజెపి అధ్యక్షులు ఎం ఎన్ ఎం పరశురామ్ రాజు లు కొనియాడారు.. బుధవారం ఇక్కడ డాబా గార్డెన్స్ వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ప్రెస్ క్లబ్ లో బ్రహ్మకుమారిల ఆధ్వర్యంలో ఉగాది సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వీరు మాట్లాడుతూ అన్ని పండుగలు నిర్వహించడంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలను బ్రహ్మకుమారీస్ ఎన్నో చేపడుతూ పలు సంస్థలకు ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు.. తెలుగు సంవత్సరాది ఉగాది అందరి జీవితాల్లోనూ వెలుగులు నింపాలని వీరు ఆకాంక్షించారు.. అలాగే ఉగాది నేపథ్యంలో పలువురు ప్రముఖులను సత్కరించుకోవడం కూడా అభినందనీయమన్నారు.. కార్యక్రమం నిర్వాహకురాలు ప్రజాపిత బ్రహ్మకుమారి బికే రామేశ్వరి మాట్లాడుతూ ఉగాది నుంచే తెలుగు నూతన సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు.. అయితే మారుతున్న కాలానికి తగ్గట్లుగా ప్రజలు కూడా తమ ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని .. ప్రతి ఒక్కరూ తమ దయనందిన జీవితంలో మరింతగా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.. ఈ ఉగాది పర్వ దినం మంచి చెడుల విశిష్టతను స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. అందువల్లే ఉగాది పచ్చడిలో కూడా తీపి.. కారం.. చేదు.. వగరు అన్నీ కూడా సమపాళ్లలో ఉంటాయన్నారు..

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి .ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్
జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఉగాది పర్వదినం సందర్భంగా పలు సేవ కార్యక్రమాలు చేపట్టడం అందులో పలువురు ప్రముఖులు ను సత్కరించుకోవడం సంతోషదాయకమన్నారు.. ఈ ఉగాది మంగళకరమనే సిద్ధాంతకర్తలు చెబుతున్నారని కాబట్టి ప్రతి ఒక్కరు ఆనందమయ జీవితం గడపాలని గంట్ల శ్రీనుబాబు..ఆకాంక్షించారు ప్రధానంగా దైవరాధన తోనే అన్ని సమస్యలు పరిష్కారం కాగలవని అందరి జీవితాల్లో కూడా సంతోషాలు మెండుగా ఉంటాయన్నారు.. ఈ సందర్భంగా అమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ శీతల్..విశాఖ కళాకారుల సంఘం అధ్యక్షులు జనార్ధన్.. నంది అవార్డు గ్రహీత శివ జ్యోతి.
ప్రముఖ నాట్య గురువు. కన్నం రమణరావు.. రంగ సాయి సంస్థ నిర్వాహకురాలు హైమావతి .. పంచాంగ కర్త సోమయాజుల నటరాజేశ్వర రావు
తదితరులును అతిథులు చేతుల మీదుగా ఘనంగా
సత్కరించారు.. ఈ సందర్భంగా జర్నలిస్టులందరికీ ఉగాది ప్రత్యేక కిట్లను
రామేశ్వరి చేతుల మీదుగా బహుకరించారు


## కాలభైరవుడికి ఏరువాక అమావాస్య సందర్భంగా మహాభిషేకం






**గాజువాక: పెన్ పవర్, మార్చి 18:**జీవీఎంసీ పరిధి 65వ వార్డు వాంబే కాలనీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కాలభైరవ స్వామికి ఏరువాక అమావాస్య సందర్భంగా మహాభిషేకం ప్రత్యేక హోమాలు పూజలు ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో జరిపించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈరోజు ఏరువాక తెలుగు సంవత్సరాదితో మొదటి అమావాస్య ఏరువాక అమావాస్య పితృదేవతలకు అత్యంత ప్రీతిపదమైన అమావాస్య కాలభైరవుడికి అభిషేకం హోమంలు చేయడం జరిగిందని దీనివల్ల మన పితృదేవులకు మన కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు , కలుగుతాయని స్వామివారిని కొలిస్తే కోరిన కోరికలు తీరుతాయని దృఢ సంకల్పంతో స్వామిని పూజిచేసి స్వామివారి కృపకు పాత్రులు అవుతారని అన్నారు. గాజువాక ప్రాంతంలో కాల బైరవ దేవస్థానం నిర్మించడం ఎంతో శుభదాయకమని కొనియాడారు పరిసర ప్రాంత ప్రజలందరూ స్వామివారిని దర్శించుకుని వారి కోరిన కోరికలు తీర్చుకోవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు. పూజా కార్యక్రమం రాఘవేంద్ర శర్మ సారిధ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు, మూలే వెంకటరామిరెడ్డి,పప్పల ఆదిలక్ష్మి ,హిమజ, పద్మ, చిట్టెమ్మ, జానకి, అమ్మాజీ, కాంతమ్మ, బి . వెంకటేష్ ఆలయ కమిటీ సభ్యులు కాలనీ భక్తులందరూ పాల్గొన్నారు.

## కొత్త అమావాస్య సందర్బంగా అమ్మవారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు



**కూర్మన్నపాలెం : పెన్ పవర్, మార్చి 18**
మహావిశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డ్ పరిధిలో కొత్త అమావాస్య సందర్భంగా శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయాలలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం జగన్ కణితి, బొట్టావానిపాలెం, మూడు అమ్మవారు ఆలయాల్లో కమిటీ వారు ఆహ్వాన మేరకు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి ఆలయాలు భక్తులతో కిటికీలు ఆడుతున్నాయని. ఆధ్యాత్మిక భావం పెరగడం వల్ల ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు జరుగుతున్నారని. ఆ భగవంతుని ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉండాలని కార్పొరేటర్ బోండా ఆకాంక్షించారు . వార్డు అధ్యక్షుడు విజయరామరాజు, సెక్రటరీ బొట్టా ప్రకాష్, సీనియర్ నాయకులు రాజన్ రాజు, అవి రెడ్డి సూర్యనారాయణ, మల్ల రాము, కనక సత్యం,చిన్నం నాయుడు, సహారా రాజు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో అట్టహాసంగా నూకాలమ్మ జాతర



**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 18) :**కొత్త అమావాస్యను పురస్కరించుకుని నర్సీపట్నంలో శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. బుధవారం తెల్లవారుజాము నుండే అమ్మవారి దర్శనానికి మహిళలు బారులు తీరారు. అమ్మవారిని దర్శించుకుని పసుపు కుంకుమలు సమర్పించుకున్నారు. నూతన ఆలయంలో కొలువైన అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నూతన ఆలయాన్ని, అమ్మవారి నూతన విగ్రహాన్ని దర్శించుకునేందుకు ప్రజలు ఆసక్తి కనబరిచారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో క్యూ లైన్ ల వద్ద టెంట్లు వేశారు. అమ్మవారి పండుగ పురస్కరించుకుని తరలి వచ్చే భక్తుల కోసం ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. మంగళవారం పెద్ద జాగరణ సందర్భంగా దళితవాడ నుంచి అమ్మవారి గరగలు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఇంటికి చేరుకున్నాయి. అక్కడ వారి ఆచారం ప్రకారం పాన్పు వేసి, పసుపు కుంకుమలు సమర్పించిన అనంతరం పురవీధులలో భక్తుల దర్శనార్థం ఊరేగింపుగా తిరిగాయి. గరగలతో పాటు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, చింతకాయల రాజేష్, నూకాంబిక ఆలయ కమిటీ చైర్మన్ కొరప్రోలు శ్రీనివాసరావు మరియు పట్టణ ప్రముఖులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పెద్ద జాగరణ సందర్భంగా అబీద్ సెంటర్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

## ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే : ప్రసాదుల



**గాజువాక : పెన్ పవర్, మార్చి 18:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన 20 నెలలలో ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ,ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుంది అని గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు.గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దివ్యాంగ శక్తి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దివ్యాంగ శక్తి అనే పథకం ద్వారా దివ్యాంగ సోదరులకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నారు అన్నారు. గతంలో 40 శాతం పైబడిన దివ్యాంగులకు మాత్రమే సుమారు 2. 06 లక్షల మందికి ప్రభుత్వ సబ్సిడీ లబ్ది చేకూరేది అని అన్నారు. మరి ఇప్పుడు కూటమి ప్రభుత్వం తెచ్చిన ఈ దివ్యాంగ శక్తి పథకం ద్వారా దివ్యాంగులు అందరికీ ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ సుమారు 12.76 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా 207 కోట్ల రూపాయలు ఆర్థిక భారాన్ని సబ్సిడీగా అందిస్తుందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పేరుకు మాత్రమే బటన్ నొక్కుడు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టుడు అన్న చందంగా వారి పాలన సాగింది అని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వ చొరవతో గడచిన 20 నెలలుగా రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తూ యువతకు 20 లక్షల ఉద్యోగ కల్పన ధ్యేయంగా అభివృద్ధి సంక్షేమం సమపాళ్ళల్లో నడిపిస్తూ ప్రజల మన్ననలు పొందుతూ ప్రజారంజక పాలనను అందిస్తూ ముందుకు సాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షుడు తమిరే శివప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి డివి సత్య రావు, 65వ వార్డు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ దాట్ల శ్రీనివాసరాజు, 65వ వార్డు టిడిపి ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు గంటబ్బాయి, సింగంపల్లి దేముడు, జగదీష్ నాగేశ్వరరావు తదితర తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సీఎం సహాయ నిధి చెక్ అందజేత



**కూర్మన్నపాలెం పెన్ పవర్ మార్చి 18:**జీవీఎంసీ 85 వార్డ్ 16 నెంబర్ బూతు డొంకాడ గ్రామంలో అనారోగ్యంతో చనిపోయిన అట్ట అచ్చియమ్మ కుటుంబానికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు , సీఎం సహాయ నిధి నుండి 1.13.350 రూపాయలు తీసుకొని వచ్చి ఆదుకున్నారు . చెక్కును ప్రోసిడింగ్ కాపీను వార్డ్ అధ్యక్షుడు కర్రి దశేంద్ర, చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు.

ప్రధాన కార్యదర్శి విందుల రాజు, డొంకడా టీడీపీ ఇంచార్జ్ మరియు 16 బూత్ ఇంచార్జ్ గొల్లవిల్లి నూకరాజు , వార్డ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఇల్లపు ఈశ్వరరావు, వార్డ్ టిఎన్టియుసి.అధ్యక్షుడు బొబ్బరి పెంటారావు, బొబ్బరి శ్రీనివాసరావు. ఇల్లపు అప్పారావు వార్డు మహిళా ప్రధాన కార్యదర్శి రావాడ శిరీష మరియు డొంకాడ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి ఎమ్మెల్యే,సీఎంకి, వార్డ్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతన్న సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ముంచంగిపుట్టు మండల టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 18.**రైతన్న సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య అన్నారు. మండలంలో గల జర్రెల పంచాయతీ, దేగలపుట్టు గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో సన్యాసమ్మ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు "రైతన్నా మీకోసం" వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. బుధవారం రైతులను కలిసి కూటమి ప్రభుత్వం అన్నదాతల కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతో రైతులు నూతన సాగు విధానాలను అవలంబించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు. సాంప్రదాయ పంటలతో పాటు ఆధునిక సాగు పద్ధతులను అలవాటు చేసుకోవాలని, ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 6వేల రూపాయలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం 14 వేల రూపాయలు కలిపి మొత్తం 20 వేల రూ.. మూడు విడతలుగా రైతుల ఖాతాలో నేరుగా జమ చేస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ మాజీ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రాణాసింగి నిలకంఠం పాత్రో, మండల టిఎన్టియు అధ్యక్షులు పెనుమాలి చిరంజీవి, ఏఎంసి డైరెక్ట్ కొర్ర వాసుదేవ్, కిల్లో కృష్ణారావు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామస్తులు బి నర్సింగ్, రఘునాథ్, పరమేశ్, రామన్న తదితరులు పాల్గొన్నారు.



# విజ్ఞాన్ దువ్వాడలో కర్తవ్య 2కే26 సిఎస్ఆర్ కార్యక్రమం గోడ పత్రిక ఆవిష్కరణ






**కూర్మాన్నపాలెం : పెన్ పవర్,మార్చి 18:**దువ్వాడలోని విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లో 2026 ఏప్రిల్ 04న కర్తవ్య 2కే26 అనే కమ్యూనిటీ సర్వీస్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. అనాథాశ్రమాల పిల్లల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత మరియు కరుణను పెంపొందించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు.
ఈ కార్యక్రమాన్ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్‌కు చెందిన విద్యార్థి సంఘం వింగ్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇట్స్ అవర్ డ్యూటీ టు కేర్ అనే థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం అనాథ పిల్లలను ముఖ్యంగా దృష్టిలో ఉంచుకుని, వారికి ప్రోత్సాహకరమైన మరియు సృజనాత్మక కార్యక్రమాల ద్వారా మద్దతు అందించడానికి లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే ఇతరులకు సేవ చేయడంలోనే నిజమైన ఆనందం ఉంది అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేస్తున్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంప్ నిర్వహించి సాధారణ ఆరోగ్య పరీక్షలు మరియు డెంటల్ చెకప్‌లు చేయనున్నారు. పిల్లల కోసం సృజనాత్మక మరియు ప్రతిభా వికాస కార్యక్రమాలు, అవసరమైన వస్తువుల పంపిణీ వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.
విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెంపొందిస్తూ, సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత వ్యక్తులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.
ఈ కార్యక్రమం ఎంబీఏ విభాగాధిపతి డా. బి. చంద్ర మార్గదర్శకత్వంలో, వి. శివాజీ, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సమన్వయంతో, విద్యార్థి కోఆర్డినేటర్ల సహకారంతో నిర్వహించబడుతోంది.
ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. జె. సుధాకర్ , రెక్టర్ డా. వి. మధుసూదనరావు కార్యక్రమ నిర్వాహకులను అభినందించి, ఇలాంటి సామాజిక కార్యక్రమాలు బాధ్యతాయుత పౌరులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అర్హులైన పేదలను ఆదుకోవాలి.సిపిఐ డిమాండ్.

- పేదలకు ఇల్లు సాగుభూమి అందజేయాలి,సిపిఐ జిల్లా కార్యదర్శి,మండంగి మన్మధరావు డిమాండ్,




**గుమ్మలక్ష్మీపురం మార్చి 18 పెన్ పవర్.**మన్యం జిల్లాలో ఉన్న ప్రజలకు అర్హులైన పేదలకు ఇల్లు,ఇళ్ల స్థలము,సాగ భూమి అందజేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మండంగి మన్మధరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,బుధవారం నాడు గుమ్మలక్ష్మీపురం లో విలేకరుల సమావేశంలో మన్మధరావు మాట్లాడుతూ పాలకులు అధికారంలో రాక మునుపు ఎన్నికల హామీలు గుప్పిస్తున్న ప్రకారము జిల్లాలోని అర్హులైన పేదలకు ఇంటి స్థలము ఇల్లు సాగుభూమి సాధనకై ఈనెల 24వ తారీఖున చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాన్ని ప్రజలందరూ జయప్రదం చేయాలని ఆయన కోరారు,పట్టణంలో నివసించే పేదలకు రెండు సెంట్లు,గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు చొప్పున ఇంటి స్థలము మంజూరు చేయాలని అలాగే ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సాయం చేయాలని భూమిలేని నిరుపేదలకు సాగు భూమి పంపిణీ చేయాలని,తిట్కో ఇల్లు లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని అలాగే జీవో ఎంఎస్ నెంబర్ 23 ను షర్లిప్ ఇవ్వాలని భూమాపి అరికట్టాలని అర్హులైన ప్రభుత్వాని కోరారు.పేదలకు రేషన్ కార్డులు పూర్తిస్థాయిలో పెన్షన్లు ఇవ్వాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నామని ఆయన తెలిపారు,రాష్ట్ర వ్యాప్తి ఆందోళన కార్యక్రమానికి ప్రజలందరూ సంపూర్ణ మద్దతు తెలపాలని ఆయన కోరారు,ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పువ్వుల ప్రసాద్ అన్నంగి సింగన్న కార్యదర్శి కే రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ తల్లి జాతరకు ఘటాలతో ఊరేగింపు

**లీలా సుందరయ్య నగర పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నూకాలమ్మ వారి జాతర**




**విశాఖ తూర్పు,పెన్ పవర్,మార్చి18:** నియోజకవర్గం 11వ వార్డు,పాత ఆరిలోవలో వెలిసియున్న శ్రీ నూకాలమ్మ తల్లి జాతర సందర్భంగా లీలా సుందరయ్య నగర్ గ్రామం నుండి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారి ఘటాలను ప్రతి ఏటా ఆనవాయితీగా వీధుల్లో ఊరేగిస్తూ జాతరగా అమ్మవారి దర్శనం చేసుకుంటారు.లీలా సుందరయ్య నగర్ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ పండుగ వాతావరణంలో సమీప ప్రాంత ప్రజలు కుటుంబాలకు తరలివచ్చి వేడుకలో పాల్గొనడం ఆనవాయితుగా వస్తుంది. లీల సుందరయ్య నగర్ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు 13వ వార్డు టిడిపి అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు,చొప్ప సూర్యకుమార్,బండారు శంకర్రావు,ఎన్ అవతారం, వేమలి ఈశ్వర్రావు,తమటపు అప్పారావు, పాసిలి సన్యాసినాయుడు,వర్రి సన్యాసప్పదు,బండారు సన్యాసిరావు,రావి శ్రీనివాసరావు.అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు

# నర్సీపట్నంలో దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన స్పీకర్




**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 18) :**దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ 3వ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీని కేవలం మూడు నెలల్లోనే నెరవేర్చిందని, ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడారు.
ఈ దివ్యాంగ శక్తి పథకం ద్వారా 40 శాతం లేదా అంతకన్నా ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులందరికీ నేటి నుంచి ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం వర్తిస్తుందని ఆయన వివరించారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులతో పాటు విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో నడిచే సిటీ ఆర్డినరీ బస్సులలో కూడా ఈ ఉచిత ప్రయాణం వర్తిస్తుందని తెలిపారు. అయితే నాన్-స్టాప్, సప్తగిరి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, మరియు అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులలో మాత్రం ఇప్పటి వరకు ఉన్న 50 శాతం రాయితీ యధాతథంగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో సుమారు 11 లక్షల మంది దివ్యాంగులు ఉండగా, ప్రస్తుతం కేవలం 2 లక్షల మంది మాత్రమే ఆర్టీసీ పాస్ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారని, ఈ కొత్త ఉచిత ప్రయాణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్పీకర్ కోరారు. ఉచిత రవాణా సదుపాయంతో పాటు దివ్యాంగుల కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తోందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా 7,65,817 మంది దివ్యాంగులకు ప్రతి నెలా రూ. 6,000 చొప్పున పింఛను అందిస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం నెలకు రూ. 469 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. అంతేకాకుండా ఉద్యోగాల్లో దివ్యాంగులకు ఉన్న 4 శాతం రిజర్వేషన్‌ను కూడా కూటమి ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ రాజాన వీర సూర్యచంద్ర, ఆర్టీసీ డివిజన్ మేనేజర్ దీరజ్ , మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, టిడిపి పట్టణ కార్యదర్శి లాలం మురళీకృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆదిలక్ష్మి, టిడిపి నాయకులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# సదరన్ ఇన్స్టిట్యూట్స్ స్పోర్ట్స్ మీట్-2026






- విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 18 :** సదరన్ ఇన్స్టిట్యూట్ విద్యాసంస్థల ఆధ్వర్యం లో నిర్వహించిన యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2 026 కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా రైల్వే గ్రౌండ్‌లో నిర్వహించిన వాలీ బాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడి వారిలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించారు. విద్యా ర్థుల్లో ఉత్సాహాన్ని నింపుతూ క్రీడలు ఆరోగ్యా నికి ఎంతో మేలు చేస్తాయని, శారీరక దృఢత్వం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా అందిస్తా యని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సదరన్ ఇన్స్టిట్యూట్స్ అధినేత సతీష్ పొన్నం, స్థానిక ప్రముఖులు జగదీష్, జగన్, గణేష్ తదితరులు పాల్గొన్నా రు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీల్లో చురుకుగా పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా మ్యాపింగ్‌లో ఖచ్చితత్వం అత్యంత కీలకం





జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 18 :** ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అధికారులు, బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు) అత్యం త అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. జిల్లా లోని ఏడు నియోజకవర్గాల పరిధిలో పనిచేస్తు న్న అధికారులు, బీఎల్వోల కోసం గురుజాడ కళాక్షేత్రంలో బుధవారం ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిక్షణను రెండు విడతలుగా నిర్వహించగా, ఉదయం నాలుగు నియోజకవ ర్గాలకు, మధ్యాహ్నం మూడు నియోజకవర్గాల కు చెందిన సిబ్బందికి శిక్షణ అందించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఓటర్ల జాబితాను 2002 నాటి జాబితాతో సరిపోల్చి ఖచ్చితమైన మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ప్రతి ఓటరు వివరాలను సమగ్రం గా పరిశీలించి, ఎటువంటి డూప్లికేట్లు లేదా లోపాలు లేకుండా డేటాను సరిచూడాలని సూచించారు.మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితత్వంతో కొనసాగాలని, ప్రతి దశలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ లో ఓటర్ల జాబితా కీలకమైనదని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పని చేయాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలు, ఎలక్షన్ సెల్ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతి ఇంటా సంతోషాల వెలుగులు నింపాలి
జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

# ఉగాది సందేశం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 18 :**నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజే స్తూ, ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు వెల్లివిరి యాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసా ద్ ఆకాంక్షించారు. శ్రీ పరాభవ నామ సంవత్స రంలో ప్రతి కుటుంబం ఆనందంతో జీవించాలని, ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుప డాలని ఆయన పేర్కొన్నారు.ఆర్థికంగా ప్రతి కుటుంబం అభివృద్ధి సాధించాలని, జిల్లా పారి శ్రామిక మరియు సామాజిక రంగాల్లో మరింత పురోగతి సాధించాలని కలెక్టర్ ఆశాభావం వ్య క్తం చేశారు. “స్వర్ణాంధ్ర ఏ 2047” లక్ష్య సాధ నలో విశాఖపట్నం జిల్లా ముందంజలో నిలవా లని ఆయన కోరుకున్నారు.ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం నిర్వహించనున్న జిల్లా స్థాయి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్త య్యాయని తెలిపారు. వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో ఈ వేడుకలు ఘనంగా జరగనున్నా యని వెల్లడించారు.
జిల్లా ప్రజలందరూ ఈ ఉగాది వేడుకల్లో పాల్గొని నూతన సంవత్సరాన్ని ఆనందంగా ఆహ్వానిం చాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# రంజాన్ ఆత్మీయత ప్రతిబింబించిన ఇఫ్తార్ విందు


- ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొనం
- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు






**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 18 :** మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఉడా చిల్డ్రన్ థి యేటర్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్య క్రమం భక్తి, సౌహార్ద వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఈ నెల లో పాటించే ఉపవాస దీక్షలు, ఆత్మ నియంత్ర ణ, క్రమశిక్షణ, సేవాభావం సమాజానికి ఆద ర్శంగా నిలుస్తాయని అన్నారు. పరస్పర ప్రేమ, దయ, దాతృత్వ భావాలను పెంపొందించే ఈ పవిత్ర మాసం సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ము స్లింల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలను అ మలు చేస్తోందని, మత సామరస్యాన్ని పెంపొం దించే దిశగా నిరంతరం చర్యలు తీసుకుంటోంద ని తెలిపారు.
ఈ కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే రెహమాన్, జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, సౌత్ టీడీపీ ఇంచార్జి సుధాకర్, కార్పొరేటర్ సాదిక్, అలాగే ముస్లిం మైనార్టీ పెద్దలు, స్థానిక నాయ కులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. మార్చి 18:** తెలుగువారందరికీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు. ఉగాది అనేది రైతులకు ప్రత్యేకమైన పండుగ, అన్నదాతల కొత్త ఆశలకు, ఆరంభాలకు, సంప్రదాయాలకు నాంది పలికే పండుగగా రామ్మోనానాయుడు చెప్పుకొచ్చారు. ఉగాది పండుగ తనకు ఎప్పుడూ ప్రత్యేకమైనదని, తెలుగువారిలో కొత్త ఆనందాలు తెచ్చే పండుగల్లో ఉగాది ఒకటన్నారు. ఉగాది పర్వదినాన్ని అందరూ సంతోషంగా జరుపుకోవాలనీ, ప్రజారంజక కూటమి పాలనలో అభివృద్ధి వైపు బలమైన అడుగులు వేస్తున్న సంధర్భంలో ఈ నూతన తెలుగు సంవత్సరం రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాలు నెరవేర్చి ఏడాది పొడవునా సుఖ సంతోషాలను అందివ్వాలని ఆకాంక్షించారు. రైతులకు, మహిళలకు, ప్రత్యేకంగా శ్రీకాకుళం జిల్లా ప్రజలకు పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను తెలియజేశారు.

# ప్రజల ప్రేమ నమ్మకం ఆశీర్వాదాలుతో ప్రజలకు సేవ చేయగలిగాను



- కార్పొరేటర్ గా ఐదు సంవత్సరాల సేవలో ప్రజాసేవను పరమార్థంగా భావించాను
- వార్డు అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం ప్రతి ఇంటి సంక్షేమం కోసం ఎంతో శ్రమించాను
- మీ కార్పొరేటర్ గా మన్నలను పొందాను కెల్లా సునీత సత్యనారాయణ




**విశాఖ తూర్పు,పెన్ పవర్, మార్చి 18:** విశాఖ తూర్పు నియోజకవర్గం 13వ వార్డు నుండి మీ అందరి ఆశీర్వాదాలు, ప్రేమ, నమ్మకం మరియు అండతో నేను కార్పొరేటర్ 5 సంవత్సరాల సేవా కాలాన్ని పూర్తి చేసుకున్నాను. ఈ పదవిని నేను అధికారంగా కాకుండా, ప్రజలకు సేవ చేసే పవిత్ర బాధ్యతగా భావించి ప్రతి రోజూ నా వంతు కృషి చేశాను.ఐదు సంవత్సరాల ప్రయాణంలో వార్డు అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం మరియు ప్రతి ఇంటి సంక్షేమం కోసం ఎంతగానో శ్రమించాను. ఈ ప్రయాణంలో నన్ను నమ్మి ప్రతి అడుగులో అండగా నిలిచిన మన వార్డు నాయకులకు ప్రజలందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు.మీ ప్రేమ, ప్రోత్సాహం మరియు ఆశీస్సులే నాకు ఎల్లప్పుడూ శక్తి, ధైర్యం ఇచ్చాయి.

1748 ఓట్ల మెజారిటీతో కౌన్సిల్ కి పంపిన ఆ క్షణం నా జీవితంలో ఎప్పటికీ మరువలేనిది. ఆ రోజు నుంచి ప్రతి విషయాన్ని సహనంగా నేర్పిస్తూ, నన్ను ప్రోత్సహిస్తూ ఈ రోజు సమాజంలో నాకు ఒక పేరు రావడానికి మీరు అందరూ కారణమయ్యారు. మీ అందరి ఋణం నేను ఎప్పటికీ తీర్చుకోలేనిఅంటూ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.రానున్న రోజులలో ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మోడీ ప్రభుత్వం పై వైయస్సార్ షర్మిల ఆగ్రహం



**పద్మనాభం. పెన్ పవర్, మార్చి 18 :**ప్రధానమంత్రి మోడీ రాక్షస పాలన సాగిస్తున్నా రన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైయస్సార్ షర్మిల అన్నారు, మండలంలోని కోరాడ గ్రామంలో ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 నుండి నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా బుధవారం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉంటేనే రాజ్యాంగం ఉంటుందని అన్నారు. దేశంలో 12 సంవత్సరాలుగా బిజెపి పాలన కొనసాగుతుంది అన్నారు బడుగు బలహీన వర్గాల వారికి ఎటువంటి ఉపాధి హామీ పథకాలు ఉపాధి అవకాశాలు లేవన్నారు ఎంతోమంది జీవనోపాధి పొందుతున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వాహ్యం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు 40 శాతం నిధులు ఇవ్వాలని 60 శాతం నిధులు కేంద్రం నుంచి ఇస్తామని కొత్తగా చట్టం తీసుకొచ్చారు ఈ చట్టంలో వంద రోజుల నుండి 120 రోజులు పని కల్పిస్తామని జాబ్ కార్డ హోలర్లను మబ్బి పెట్టడం కోసమే అనేక ఎత్తుగడలు వేస్తున్నారు అన్నారు నా తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీరందరూ గెలిపించి ఇచ్చిన అవకాశాన్ని ఆయన ఎంతగానో చాకచక్యంగా బడుగు బలహీన వర్గాలతో పాటు మధ్యతరగతి కుటుంబాలు వారికి అన్ని అవకాశాలు కల్పించే విధంగా 108. ఫీజు రియంబర్స్మెంట్. ఆరోగ్యశ్రీ. బడుగు బలహీన వర్గాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం. సీఎంగా మొదటి సంతకం ఉచిత విద్యుత్తు ఉచిత విద్యుత్ బకాయిలు పూర్తిగా మాఫీ చేసిన ఘనత. వివిధ బ్యాంకుల్లో ఉన్న రైతుల సంబంధించిన అప్పులను పూర్తిగా రుణమాఫీ చేసిన ఘనత నా తండ్రి రాజశేఖరరెడ్డికే దక్కింది అన్నారు.

రాష్ట్రంలో పేదవాడు బాగుండాలని అనేక పథకాలు పేదవారు కుటుంబాల కోసమే ఏర్పాటు చేసిన ఆయన్ని మరవలేమన్నారు. అటువంటి పాలన మరల మన రాష్ట్రంలో కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంట

## రీ సర్వే జరిగిన గ్రామాల రైతులందరికీ వెంటనే పట్టాలో పంపిణీ చేయాలి.

- ఆర్ డి ఓ ఎం వివిఎస్ లోకేశ్వరరావు.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 18 :**ఇటీవల కాలంలో రీ సర్వే జరిగిన గ్రామాల రైతులందరికీ పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయాలని ఆర్డీవో ఎం వివిఎస్ లోకేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో రెవెన్యూ ఉద్యోగులతో ఆర్డిఓ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే జరిగిన గ్రామాల్లో రైతుల భూములకు వెంటనే ఈ కేవైసీ చేయించి నూతన పట్టాలను సిద్ధం చేయాలన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాల్లోని రైతులందరికీ వెనువెంటనే పట్టాలను పంపిణీ చేయాలని అన్నారు. రీ సర్వేపై వీఆర్వోలు వీఆర్ఏలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా పి జి ఆర్ ఎస్ లో వస్తున్న భూవివాదాలు సమస్యలను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సాధ్యమైనంత వరకు త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. భూ సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు కలెక్టర్ రోల్ మాపింగ్ చేయాలన్నారు. వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే. శంకర రావు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కార్పొరేటర్లకు ఘన వీడ్కోలు సత్కారం

### చిన్న శ్రీను కుమార్తె, 'చిన్న శ్రీను సోల్జర్స్' అధ్యక్షురాలు సిరమ్మ



**భిమిలి, పెన్ పవర్, మార్చి 18 :** జీవీఎంసీ కార్పొరేటర్ల ఐదేళ్ల పదవీకాలం ముగిసిన సందర్భంగా, విశాఖపట్నం జిల్లా మద్దిలపాలెంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సత్కార కా ర్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్య క్షుడు కేకే రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను కుమార్తె, 'చిన్న శ్రీను సోల్జర్స్' అధ్యక్షురాలు సిరమ్మ ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్లను సత్కరించారు.



ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ, గత ఐదేళ్ల కాలంలో కార్పొరేటర్లు ప్రజలకు చేరువగా ఉంటూ విశేష సేవలు అందించారని కొనియాడా రు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో నగరాభివృద్ధికి వారు చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు. పదవీకాలం ముగిసినప్పటికీ ప్రజలతో అనుబంధాన్ని కొన సాగిస్తూ, భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతా నికి కృషి చేయాలని సూచించారు.అనంతరం 1వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి అక్రమాని పద్మ రాము నాయుడు, 4వ వార్డు కార్పొరేటర్ డి. కొండలరావులను పూల బొకేలు అందించి, దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు, పార్ల మెంటరీ ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చా ర్జీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, 'చిన్న శ్రీను సోల్జర్స్' సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో "అభివృద్ధి చెందుతున్న సాంకేతికత" అనే అంశం పై మూడు రోజుల అవగాహన మరియు ప్రాయోగిన శిక్షణా



**గండేపల్లి, పెన్ పవర్, మార్చి, 18:**ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల వారి ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లాలోని గ్రామీణ పాఠశాలల విద్యార్థుల కోసం మార్చి 16 నుండి 18 వతేదీ వరకు మూడు రోజుల "అభివృద్ధి చెందుతున్న సాంకేతికత" అనే అంశంపై అవగాహన సదస్సు మరియు ప్రాయోగిక శిక్షణ కార్యక్రమంవిజయవంతంగా నిర్వహించామని కళాశాల చైర్మన్ డావ పరుచూరి కృష్ణారావు తెలియజేసారు. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ విజ్ఞాన సాంకేతికశాఖ (డి.ఎస్.టి ) ఆధ్వర్యంలో " ద్వారా ప్రాయోజితమైనదని, ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన 347 మందివిద్యార్థులు పాల్గొన్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో కృత్రిమ మేధస్సు ఏఐ ), సైబర్ భద్రత, ఇంటర్నెట్ ఆఫ్టింగ్స్ (ఐ ఓ టి ), మొబైల్ అప్లికేషన్లు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల పై అవగాహన కల్పించడం మరియు వాటిని సురక్షితంగా, సమర్థవంతంగా ఉపయోగించడం పై శిక్షణ ఇవ్వబడ్డాయని, ఇలాంటి కార్యక్రమాలు పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహనకల్పించి, బాధ్యతాయుతంగా సాంకేతికతను వినియోగించేలా మారుస్తాయని తెలిపారు.




కళాశాల ప్రిన్సిపాల్ డివ జి. నరేష్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ పాఠశాల దశ నుండే ౼× సాధనాలను ఉపయోగించడం, సైబర్ దాడుల నుండి తమను తాము రక్షించుకోవడం, మొబైల్ అప్లికేషన్లను విద్యా ప్రయోజనాల కోసం వినియోగించడం వంటి అంశాలను నేర్చుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ప్రొగ్రామ్ కోఆర్డినేటర్ డావ వి. ప్రశాంత్, డి.ఎస్.టి , భారత ప్రభుత్వానికికృతజ్ఞతలు తెలుపుతూ, ఈ కార్యక్రమాన్ని తమ కళాశాలకు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. మూడు రోజుల పాటు విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించుకున్నారని, ఇందులో పరిశ్రమ మరియు అకాడమియా నుండి వచ్చిన 10 మంది నిపుణులు ఉపన్యాసాలు ఇవ్వడం, హ్యాండ్స్ – ఆన్సెషన్లు, ప్రాజెక్ట్ ఎక్స్పో మరియు వైద్య శిబిరం నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలిగిందని తెలిపారు.

ఈకార్యక్రమానికి డైరెక్టర్ (మేనేజ్మెంట్) శ్రీ ఎం.వి. హరినాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం. సతీష్, డైరెక్టర్–అకడమిక్స్ డా॥ కె. సత్యనారాయణ, డీన్–కెరియర్ డెవలప్మెంట్ డావఇంజినీరింగ్ కళాశాల డావ ఎం. రాధికామణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డావ వై. జయబాబు, వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు మరియు విద్యార్థులు హాజరయ్యారు.

## రంజాన్ పర్వదినాన అందరూ సంతోషంగా ఉండాలి.

- పర్వదినం ఆనందం ప్రతి గృహంలో వెల్లి విరియాలి.
- మజీద్ కమిటీ సభ్యులతో సమావేశమైన ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా.
- రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముందుగా ముస్లిం సోదర సోదరీమణులకు శు భాకాంక్షలు తెలిపిన చింతపల్లి ఏఎస్పి, సీఐ, ఎస్సై లు.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 18.** రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదర, సోదరీమణులు ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా జరుపుకోవాలని స్థానిక ఏఎస్పి నవజ్యోతి మిశ్రా అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని స్థానిక మజీద్ ఏ క్యూబా లో ప్రతిరోజు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రార్థనలు, రోజా ఉన్నవారు పాటిస్తున్న సహారి, ఇఫ్తార్ విందులు తదితర కార్యక్రమాలపై స్థానిక మజీద్ ఇమామ్ మహమ్మద్ సాహిద్, ముస్లిం కమిటీ సభ్యులతో బుధవారం ఆయన స్థానిక సీఐ ఎం వినోద్ బాబు, ఎస్సై జి వీరబాబుల ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మజీద్ ఇమామ్ సాహిద్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే క్రమంలో స్థానిక మజీద్ కు సంబంధించి చుట్టుపక్కల గాని, గ్రామంలో గాని, ఇతర ఏ విధంగానైనా సమస్యలు ఉన్నాయా అని కమిటీ సభ్యులను ప్రశ్నించారు. సమస్యలు ఏమీ లేవని కమిటీ సభ్యులు చెప్పడంతో రంజాన్ పర్వదినాన్ని సంతోషకరమైన వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ముందుగా ముస్లిం సోదర, సోదరీమణులందరికీ ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అదే క్రమంలో సీఐ వినోద్ బాబు, ఎస్సై వీరబాబు లు, మజీద్ ఇమామ్ మహమ్మద్ సాహిద్, మజీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా, సభ్యులు షేక్ సత్తార్, షేక్ ఖాసిం వల్లి, షేక్ దర్గా, మండల కో ఆప్సన్ సభ్యుడు, షేక్ నాజర్ వల్లి, షేక్ మీరా, వల్లీ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు ప్రభుత్వం యాంత్రిక పనిముట్లను పంపిణీ చేయాలి

మండల వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 18.**రైతన్నలకు ప్రభుత్వం యాంత్రిక వ్యవసాయని ప్రోత్సహిస్తూ పనిముట్లను పంపిణీ చేయాలని ముంచంగిపుట్టు మండల వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి అన్నారు. మండలంలో గల వనుగుమ్మ పంచాయతీ కేంద్రంలో రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమంలో ఆమే బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత ఏడాది మాదిరిగా టెక్నాలజీతో రైతులకు ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పథకం ద్వారా యూనిక్ ఐడి'ల నమోదు కొరకు సబ్సిడీ ద్వారా అందించుటకు ప్రోత్స హిస్తుందన్నారు. కావున ప్రతి ఒక్క రైతులు గురువారం నుండి గ్రామ సచివాలయం గ్రామ పరిధి అగ్రికల్చర్ వారిచే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో గత సంవత్సరంలో కూడా రైతు సోదరులతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు ఇస్తామని హామీ ఇచ్చిన ఏ ఒక్కరికి ఇప్పటి వరకు రైతులకు అందించినట్టు లేదని ఆమె అన్నారు. మరల ఇప్పుడు కూడ రాష్ట్ర ప్రభుత్వం అమాయకులైన రైతులకు మోసపూరితమైన హామీలతో రిజిస్ట్రేషన్ చేయించుకొని అందించకపోతే తప్పకుండా రైతు సోదరులతో మండల కేంద్రంలో ఆందోళన చేస్తామని భాగ్యవతి అన్నారు. వ్యవసాయ యంత్రాలు కోసం వ్యవసాయ శాఖ సిబ్బంది ఫోన్ నెంబర్ 9493706305 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమానికి జోలపుట్టు ఏంపిటిసి బజ్జంగి కమల, అగ్రికల్చర్ అసిస్టెంట్ రంగారావు, వెటర్నరీ పరుశురాం, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సీతమ్మ, మొహాలమ్మ, పర్సురామ్, వైసిపి నాయకులు సిద్దేశ్, మోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండపేట నియోజకవర్గం ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు.

✷ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు.




**మండపేట. పెన్ పవర్.మార్చ్ 18** :ప్రకృతి పునరుద్ధరణ సంకేతమైన ఉగాది పర్వదినం సందర్భంగా, రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్, మండపేట నియోజకవర్గం ఇంచార్జ్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ తెలుగు క్రొత్త సంవత్సరం అందరి ఇండ్లలో సంతోషాలు, ఆరోగ్యం, సమృద్ధి నింపాలని ఆయన కోరుకున్నారు. మండపేట ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం ఆనందాలతో మిళితమై ఉండాలని ఆశించారు. ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని తోట త్రిమూర్తులు కోరుకున్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఉగాది శోభాయమానంగా మారి, అందరి హృదయాల్లో కొత్త ఆశలు చిగురించాలని ఆయన ఆకాంక్షించారు. మండపేట ప్రజల ప్రేమ, మద్దతు తనకు ఎప్పుడూ ప్రేరణ అని తోట త్రిమూర్తులు తెలిపారు. ఈ ఉగాది అందరికీ శుభప్రదమైన సంవత్సరంగా నిలవాలని ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## జగన్ ను కలిసిన మాజీ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి.



**మండపేట. పెన్ పవర్.మార్చ్ 18 :**మాజీ ముఖ్య మంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నీ మండపేట పురపాలక సంఘం మాజీ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి బుధవారం కలిశారు. తాడేపల్లి లోని జగన్ నివాసం లో ఆమె ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె భర్త పతీవాడ రమణ, ఓం జ్యువెలరీ అధినేత కొమ్ము రాంబాబు లతో కలిసి జగన్ తో భేటీ అయ్యారు. మంగళ వారం తో చైర్ పర్సన్ పదవి కాలం ముగిసింది. ఈ నేపథ్యంలో అధినేత జగన్ ను కలవడం ప్రాధాన్యత ను సంతరించుకుంది. ఈ సందర్భంగా మండపేట నియోజకవర్గంలో వైసీపీ పరిస్థితి ఆయన అడిగి తెలుసుకున్నారు. తనకు అవకాశం ఇచ్చినందుకు జగన్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి కంచుకోట గా ఉన్న మండపేట మున్సిపాల్టీ లో తాము పోటీ చేసి గెలుపొందినట్లు వివరించారు. జగన్ వలనే తను చైర్ పర్సన్ అయ్యాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జగన్ వారితో మాట్లాడుతూ పార్టీ అవకాశాలు ఇస్తుందని పేర్కొన్నారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన ను అడ్డుకొని ప్రజల పక్షాన పనిచేయాలని చెప్పారు. తన ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని జగన్ అన్నారని రాణి స్థానిక మీడియా కు తెలిపారు.

## నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలయ తప్పవు- సిఐ పి. వీరబాబు



**అమలాపురం/ అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 18:**ఇటీవల మందుగుండ తయారు కేంద్రంలో జరిగిన ప్రమాదంతో పోలుసు అధికారులు మందుగుండు తయారి కేంద్రాలు, గోదామలను తణీకీలు ముమ్మరం చేసారు. దీనిలో భాగంగా

అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మార్కెట్ ఏరియాలో రెండు చోట్ల , పేరూరు గ్రామంలో రెండు చోట్ల ఇల్లీగల్ ఫైర్ క్రాకర్స్ గురించి సమాచారం రావడంతో సిఐ పి. వీరబాబు, ఎస్ఐ శ్రీనివాసు ఆకస్మికంగా తనిఖీలు చేసారు . షాపు యజమానులకు అనుమతి లేకుండా ఫైర్ క్రాకర్స్ ను నిల్వ ఉంచిన ,అమ్మిన అది చట్టరీత్యా నేరం అని వివరించడం జరిగింది. అందుకు విరుద్ధంగా ఏవిధమైన అమ్మకం కొనుగోలు నిల్వ వంటి చర్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# పినపళ్ళ లో ఉచిత పశువైద్య శిబిరం





**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 18;**మండలంలోని పినపళ్ళ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆలమూరు వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆలమూరు మండలం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎల్ అనిత అధ్యక్షతన ఈ పశు వైద్య శిబిరాన్ని ఆలమూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తపల్లి వెంకటలక్ష్మి దుర్గారావు అధ్వర్యంలో పినపళ్ళ గ్రామ సర్పంచ్ సంగీత శుభాష్,మాజీ ఏఎంసీ చైర్మన్ వక్కపట్ల లక్ష్మణరావు, ఎంపిటిసి పెద్దిరెడ్డి పట్టాభి రామయ్య,వైస్ చైర్మన్ కేతా రాంబాబు,కొత్తూరి సాయి, జనసేన నాయకులు కొత్తపల్లి నగేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో రెండు పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకునేందుకు కూటమి ప్రభుత్వం బడ్జెట్ కేటాయించగా మొదటిది నర్సిపూడి గ్రామంలో దిగ్విజయంగా పూర్తి అయ్యిందని, రెండోవది పినపళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసామని ఆమె తెలిపారు.ఈ పశువైద్య శిబిరంలో డాక్టర్ బి సుభాష్ చంద్ర సమక్షంలో 50 మంది పశు పోషకులు తీసుకువచ్చిన 79 పశువులకు వైద్య సేవలను అందజేసారు. వాటిలో 35 పశువులకు ఆరోగ్య గర్భకోశ పరీక్షలు నిర్వహించగా మిగిలిన 34 పశువులకు నట్టల నివారణ నిర్వహించి పశు ఆరోగ్య నిమిత్తం మెరుగైన పోషక విలువలు కలిగిన మినరల్ మిక్చర్ ప్యాకెట్లును, ప్రతి ఒక్క పశువుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యనమదల రాణి శ్రీనివాస్, నామాల సుబ్బారావు,జంగం రామారావు, మార్కెట్ కార్యదర్శి వి పైడేశ్వరావు పశు వైద్య శాఖా,మార్కెట్ కమిటీ సిబ్బంది, పాడి రైతులు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలే కాదు.

ఇవ్వన్ని హామీలు కూడా అమలు చేసే ఘనత కూటమి ప్రభుత్వనిది.

మండపేటలో దివ్యాంగ శక్తి పథకం ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ళ.



**మండపేట. పెన్ పవర్.మార్చ్ 18 :**ఎన్నికల ముందు ఇచ్చిన హామీల తో బాటు ఇవ్వని హామీలు సైతం అమలు చేస్తున్న ఘనత కేవలం కూటమి ప్రభుత్వం కు మాత్రమే దక్కుతుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు.దివ్యాంగులకు ఉగాది కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన దివ్యాంగ శక్తి పథకాన్ని బుధవారం మండపేట పట్టణంలో స్థానిక బస్టాండ్ వద్ద రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ దివ్యాంగులతో కలసి ఆర్.టి.సి బస్సులో ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, కేపీ రోడ్ , కలువపువ్వు సెంటర్ వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్నవారని తెలిపారు. గతంలో 'చేయూత' కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశామని ప్రస్తావించారు. ట్రైసైకిళ్లతో పాటు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి త్రీ వీలర్లను అందించామని గుర్తుచేశారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచి ఇస్తున్నామని స్పష్టం చేశారు. మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత ఆనందంగా చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమేనని చెప్పుకొచ్చారు. దివ్యాంగులకు అండగా నిలబడాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అనంతరం మండపేట మున్సిపాలిటీ వద్ద ఏర్పాటుచేసిన ఆత్మీయ విందులో దివ్యాంగులతో కలసి ఎమ్మెల్యే వేగుళ్ల భోజనం చేశారు. తొలుత ఈ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ మంగళగిరి బస్టాండ్ లో ప్రారంభించగా అనంతరం ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే లు ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, దివ్యాంగులు, అధికారులు, మునిసిపల్ కమిషనర్ టీవీ రంగారావు, ఎంపిడిఓ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారానికి ఎంపికైన పసుపులేటి అయ్యప్పస్వామి




**అంబాజీపేట, పెన్ పవర్, మార్చి18,** ఉగాది పర్వదినం సందర్భంగా ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉగాది పురస్కారానికి ముక్కామల గ్రామానికి చెందిన పసుపులేటి అయ్యప్పస్వామి గరగ నృత్య విభాగంలో ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం విభాగంలోని యూత్ అడ్వాన్స్మెంట్ సాంస్కృతిక శాఖ ఉగాది పురస్కారాలను కళారత్న విభాగంలో 40 మందికి, సాంస్కృతిక విభాగంలో 124 మందికి ఉగాది పురస్కారాలను ప్రకటించింది. విజయవాడలో జరిగే ఉగాది సంబరాల్లో ఈ అవార్డును అయ్యప్పస్వామి అందుకోనున్నారు. కళారత్న పురస్కారాలకు సంబంధించి రూ.50 వేల నగదు, హంస ప్రతిమ బహుకరించి సన్మానించనున్నారు. ఉగాది పురస్కారంగా రూ.10 వేల నగదును, మెమోంటో జారీ చేస్తారు.

## రైతు ప్రత్యామ్నాయ పంటలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

-వ్యవసాయ శాఖ జె డి ఏ, విజయకుమార్.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్,మార్చి 18**:రైతులు ప్రత్యామ్నాయ పంటలపై ప్రత్యేక దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ జె డిఏ, విజయకుమార్ అన్నారు.

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు వ్యవసాయ శాఖ అధికారి వారి కార్యాలయంలో ఏఓ జోకా అమృత ఆధ్వర్యంలో వ్యవసాయ,ఉద్యాన సహాయకులకు ఏర్పాటు చేసిన రైతన్నా మీకోసం శిక్షణ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి కె.విజయ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నినో వల్ల ఈ సంవత్సరం వర్షాలు తక్కువ ఉంటాయని,అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని తెలియజేస్తూ రైతులు ప్రత్యామ్నాయ పంటలు గురించి ఆలోచించాలని సూచించారు.ఈ ఖరీఫ్ పంటకు సంబంధించి ముందుగా నీటిని మే 15 కి విడుదల చేస్తారని తెలియజేశారు..రైతులు ఏప్రిల్,మే నెలల లో పిఎండిఎస్ కిట్స్ విధానం ద్వారా నేల నీటి ఎద్దడికి గురికాకుండా చెయ్యడం ద్వారా కొంత మేర ఉష్ణోగ్రతలు తగ్గించవచ్చునని ఆయన సూచించారు.మరియు రబీ సీజన్ పంట నమోదు చేసుకున్న రైతులు ఈకెవైసీ చేసుకోవాలని తెలియచేశారు.ఈ కార్య క్రమంలో జగ్గంపేట డివిజన్ వ్యవసాయ శాఖ సంచాలకులు ఏ శ్రీనివాస్,వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన 'దివ్యాంగ శక్తి' పథకం...

ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు....




**అమలాపురం/ అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 18:**దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా, ఆత్మగౌ రవంతో జీవనాన్ని వెలిబు చ్చేలా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద దివ్యాంగ శక్తి దివ్యాంగుల ఉచిత బస్సు ప్రయాణాన్ని ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగి స్తూ సమాజం లో అత్యంత విభిన్న ప్రతిభా వంతులైన, పట్టుద ల కలిగిన దివ్యాంగ సోదర సోదరీమణుల కోసం దివ్యాంగ శక్తిపథకాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిం దన్నా రు. మహిళలకోసం ఉద్దేశించిన స్త్రీ శక్తి బస్సుల్లో కూడా దివ్యాం గులు ఉచితంగా ప్రయా ణించేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు.

అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ ఈ పథకం దివ్యాంగుల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమన్నారు.

ఈ పథకం కేవలం ఉచిత ప్రయాణం మాత్రమే కాదు ఆర్థిక భారం తగ్గించ డం, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ బస్సుల్లో దివ్యాం గులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి రవాణా ఖర్చులు పూర్తిగా తగ్గు తాయన్నారు. విద్య, ఉపా ధి మరియు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే దివ్యాంగులకు రవాణా ఒక అడ్డంకి కాకూడదనే ఉద్దే శంతో ప్రభుత్వం దీనిని రూపొందించిందని మెట్ల రమణబాబు అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజంలో స్వేచ్ఛగా తిరగగలిగినప్పుడే నిజ మైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. వైకల్యం శరీరానికే కానీ, వారి సంకల్పానికి కాదని ప్రతి అడుగులో రాష్ట్ర ప్రభు త్వం దివ్యాంగులకు తోడుగా అండగా ఉం టుందన్నారు. దివ్యాంగ శక్తి కార్డులను పొంది, ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు మనందరం కలిసి అడ్డం కులు లేని, అందరికీ సమాన అవకాశాలు లభించే నవ సమాజాన్ని నిర్మిద్దామన్నారు. దివ్యాంగులతో కలిసి జాయింట్ కలెక్టర్ అధికారులు బస్సులో పయనించారన్నారు. ప్రయాణం ముగిశాక దివ్యాం గుల కోసం ప్రత్యేకంగా ఆత్మీయ విందు ఏర్పాటు చేశారన్నారు. ప్రజా ప్రతిని ధులు అధికారులు దివ్యాం గులతో కలిసి బస్సులో ప్రయాణించి, అనంతరం వారితో కలిసి భోజనం చేశారన్నారు. ఇప్పటికే ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం విజయవంతంగా కొనసాగుతోందని, ఈ పథకం ద్వారా మహిళలు ఇప్పటివరకు 52 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు చేశారని ఇప్పుడు దివ్యాంగ శక్తి ద్వారా మరో కీలక వర్గానికి భరోసా కల్పించిం దన్నారు.ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, యాళ్ల దొరబాబు, అధికారి జయలక్ష్మి, నల్లా స్వామి,ఆశెట్టి ఆదిబాబు, తిక్కిరెడ్డి నేతాజీ, చింతా శంకర్ మూర్తి, డిపో మేనేజర్ డిఎల్ఎన్ శర్మ, డిటిఓ డి శ్రీనివాస రావు డిఆర్డిఏ పిడి డి రాంబాబు వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి సాయిరాం కొంకాపల్లి హరి మనోవికాస కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ రాజశేఖర్ ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com